
REGISTER No. M. 1118.



చందా సం॥ 1-కి రూ. 24-0-0. విడిపత్రిక 1-కి 0-1-0.

# ఆంధ్రపత్రిక

ప్రతిదినము ప్రకటింపఁబడును

Post Box No. 212. 31016. Telephone No. 2544

సంపుటము ౧౭ Vol. 17

చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరినెల 25-వ తేది శనివారము

MADRAS, SATURDAY, 25 th JANUARY 1930.

శ్రీ శుక్లనామ సంవత్సర పుష్యమాస బహుళ ఏకాదశి

సంచిక ౨౪౯ No. 249

# చెన్నపురి బజారు ధరలు

1930 సం॥ జనవరినెల 25-వ తేది శనివారము

**1. ధాన్యములు**

బియ్యముబస్తాలు

| | | |
|---|---|---|
| కుసుమ సెకాలిబి ,, వ 45 కలవి | రు 12 8 0 | 13 4 0 |
| సిల్లారిబి ,, డిటో 42 | ,, 13 8 0 | 14 0 0 |
| కిల్లి ,, డిటో 46 | ,, 16 0 0 | 17 0 0 |
| రాగులు రా. 164 బస్తా 1-కి | ,, 11 0 0 | 12 0 0 |
| జొన్నలు ,, ,, | ,, 19 0 0 | 20 0 0 |

**2. ధాన్యము పప్పులు**

| | | |
|---|---|---|
| కందులు బస్తా 1-కి ర 205 | ,, 16 0 0 | 10 7 0 |
| సెనగలు ,, డిటో | ,, 17 0 0 | 19 0 0 |
| పెసలు ,, డిటో | ,, 14 0 0 | 16 0 0 |
| మినుములు ,, డిటో | ,, 17 8 0 | 18 0 0 |
| ఉలవలు ,, ర 198 | ,, 8 4 0 | 8 8 0 |

**3. నూనెవస్తువులు**

| | | |
|---|---|---|
| నువ్వులనూనె బా 1-కి | ,, 110 0 0 | 118 0 0 |
| నెయ్యి మ 1-కి | ,, 14 0 0 | 19 0 0 |
| వేరుసెనగకాయ బా 1-కి | ,, 40 0 0 | 41-0-0 |
| వేరుసెనగనూనె గానుగ బా 1-కి రు 95 | మిషనునూనె 90 | |
| ఆముదము బా 1-కి | 99 0 0 | 102 0 0 |

**4. చిల్లరవస్తువులు**

| | | |
|---|---|---|
| జాయపత్రి బా 1-కి | 109 0 | |
| కరక్కాయ ,, | 60 0 0 | 00 0 0 |
| మిరపకాయలు (గుంటూరువి) బ 1-కి | 98 0 0 | 112 0 0 |
| ధనియాలు ,, బా 1-కి | 28 0 0 | 42 0 0 |
| గుంటూరుపొగాకట్టు వీశుమంచి మణుగు 1-కి | రు 40 | 45 |
| బెల్లము బా 1-కి | రు 28 0 0 | 49 0 0 |
| ఆస్కాచక్కెర బస్తా 1-కి | ,, 23 15 0 | 24 2 0 |
| చింతపండు బా 1-కి | ,, 28 0 0 | 38 0 0 |

**5. ఇనుము**

| | | |
|---|---|---|
| పట్టారకం బా 1-కి | ,, 30 0 0 | 31 0 0 |
| చదరం | ,, 24 0 0 | 30 0 0 |
| రవుండు | ,, 24 0 0 | 30 0 0 |

**6. నూలు**

| | |
|---|---|
| నెం 30 తెల్ల సింహాంబాడు | రు 7 12 0 |
| నెం 6 ,, కటారి | ,, 4 9 0 |
| నెం 24 ,, లాటి | ,, 5 10 0 |
| నెం 40 బావుటా 10 పౌ | ,, 10 0 0 |
| నెం 20½ రెట్టకేటి | ,, 6 14 0 |
| నెం 40 రాణి | ,, 8 14 0 |
| నెం 4 తెల్ల ఏనుగు | ,, 4 8 0 |
| 44 కాండో | ,, 5 2 8 |

**7. లోహములు**

| | | |
|---|---|---|
| వెండి 100 తులం 1-కి | రు 50 4 0 | రు 13 2 0 |
| బంగారు తులం 1-కి | ,, 21 13 0 | 22 0 0 |
| సవరను 1-కి | | 18 6 8 |
| ఇత్తడి బా 1-కి | ,, 244 0 0 | 246-0-0 |
| రాగి బా 1-కి | ,, 829-0-0 | 881-0-0 |

**8. రంగులు**

అనిలీను ప్యాకెట్లలోనుండు అనిలైనరంగు సింహంమార్కు

| | |
|---|---|
| పెట్టె 1-కి డ్రేలు 200 కి | రు 47 0 0 |
| ,, వీదిరంగు 1 రకం | 1 10 0 |
| ,, 14 రకములు | 1 10 6 |
| ,, 28 రకములు | 1 9 0 |
| ,, 56 రకములు | 1 8 6 |
| ,, 1 ఔంసు | 1 8 0 |
| కస్తూరిపసుపు లోటస్ రెడ్ అనగా (టర్కీ రెడ్) | 8 8 0 |
| కాంగో రెడ్ | 1 0 0 |
| ఆరెంజ్ | 1 1 0 |

# దొంగలున్నారు జాగ్రత!

(కథా విశేషము)

దేశీయ మహాసభ కీ యీ సంవత్సరము నే జేసిన హిందూస్థాన సంచార మహిమమువలనో, మరేమి కారణమునో, మొన్న రాత్రి కలలోనే నాస్వప్నము సఫల మొందెను. రెయిలు ప్రయాణము నాకంత విశ్వాసకరము కాకున్నను, పై తరగతి బండిలో నొంటరిగా, పెందలకడనే మునుగు పెట్టితిని కాని, కన్ను మూత పడుచుండ నయమున పొన్నగి స్టేషనులో నెక్కిన యొక బాటసారి, నా కెదుట చెక్కమీది కెక్కెను! కొంత సేపటికి "అంతా బాగానే యున్నదిగాని, దీపపు పురుగుల బాధ దుఃఖముగా నున్నదే!" యని పలికిన మాటలు చెవులకు దట్టి, నేను మేల్కొని చూచునప్పటికి, పట్టె పర్ధవములు తీర్చి యుండు ముఖపద్మ మొకటి నాకు ప్రత్యక్షమయ్యెను! ఒక మాటు నిర్ఘాంతపోయినాను, సామాన్యముగ నట్టి దేవత నదలించుటకు తగిన నాకు ప్రసన్నము కాదు! అందువలన "ఈ కోటాన వానిద్దగ కేకో మూసివేయడి" అని తోచిన సణుగు కాని, "ఎక్కడ నుండి వచ్చుచున్నారు స్వామీ?" అని యాయన నడుగ ప్రశ్నించితిని. ఇదినిమిత్తముగా క్రొత్తస్నేహితుడు తాని పేరు చేసిన దక్షిణాదేశ యాత్రాకథనము నాకు వినిపించదొడంగెను. ఎంతసేపటికి శయనాగతోంద్రి శ్రీరంగమునందలి సప్తప్రాకారవర్ణన ముగ్గు బాకీనలు తిరిగి మూతపడెను కనులకార్యము కట్టుపడెను, మనస్సునకు పట్టు పడెనటులు, స్వప్నమున మధుర బృందావనములు తాకేనట్టు నిద్ర మ' స్వేచ్ఛ, ఎక్కడిగని బాటసారుల యిలుకు డు వినవచ్చినట్లు మెలకువవచ్చి పెట్టెపైభాగమున వెలింగెడి విద్యుద్దీపము పైభాగము నే, గాచుచుండుము. అచట పెద్ద యక్షర ములతో [illegible] "దొంగలున్నారు జాగ్రత" అనుపదము లు మాటిమాటికి కనవచ్చుచుండుటచే నా పోలీసు బంట్రోతు లటుకొండి దగ్గరలను, సొంపైన మరియొక మనుజు లనేక మంది సోమయుండిరి, నా స్వప్నవివరము దొంగలనుండి తప్పించుకొనుటయే యది! కావున క్రొత్తగామిత్రుడు వినూ నవ్వుకొని, ఈ దైవ్య మహానుభావునితో నేను దేశములకేపోతి నాతోడ!

మేము పోయి పోయి, విశాల ధనధాన్య సమృద్ధ మహానగరమొకటి గాంచితిమి. అందొక గొప్ప మందిరము మాకగపడెను. లోని వసతి కుర్చీలు, విద్యుదీపములు, విద్యుద్దీపములు వెలుగుచు మెరయుచుం డెను. అది పురపాలక కార్యాలయమని వారు చెప్పిరి. వివిధ రీతుల వస్త్రాలంకారము గావించుకొనిన యుద్యోగులందు కొందరు సుఖాసీనులై యుండిరి. కొందరు ఫలహారము చేయుచున్న, పరస్పర సల్లాపములు సల్పుచుండిరి. మరికొందరు నిద్రతో మాలుచుండిరి. ప్రక్కగదిలో నొకడు కుర్చీలో గూర్చుండి, పంకా యూపుచుండగ నూతన ప్రకటనముల వ్రాయుచున్న, వీరెటు పెదవుల మధ్యను నొప్పినుండు పొగ యుంబడు చుండెను. అధ్యక్షుడేయనయెనట గదిముందలి జవాను, ఒక యుని యోగ్యతాపత్రమిచ్చి మాచేత నంపెను. పట్టణమం దంతటి యట్టి మేటి చరిత్రయను చదివి యాపా కెడు పట్టుచుండెను. విరామమున జనులుకొందరని దానిని తె లుపవలసి పెట్టిన మేమంతట నుండి నగరసంచారార్థము బయలువెడలితిమి. పెద్దరస్తాలు రెండు మూడు దాటగనే, మా పయనము దుస్తరమయ్యెను.

ప్రక్కవీధులు యంచిరీపు వెలుతురువలె నోచుకొనక, మురికపల్లములతో నిండుకొనుచుండెను. చెత్తచేదారములతో నిండి పరిసర ప్రదేశములు పాడువారియుండెను బాటప్రక్కల గురడగుండు విసిడిలు చేసికొనిన జంతువులు, మార్గస్థులు కడుప దగిలిపని పరుగెత్తుచు తమశరీరములనుండి ప్రవహించు మురికి నీటి గుంపులలో దాదస్తులమీద జల్లు వాసనద్రవ్యములుగ తెలంగ, మమ్ము సత్కరించినవి! ఇవి వరాహరాజములని నా మిత్రుడు చెప్పునప్పుడు నే సాక్షిగ్యపడితిని. నగరమధ్యమున సూకర శ్రేణి కిరువులు గలిపించి, నోరులేని జంతువులకే శాలా గ్రహములు చేసి, కొనిసిన గోపురు లెంచినందుకే పురపాలకులు జ్ఞానుని తీరులని నా మిత్రుండు పలికెను, నల్లపుట్టకైన నాటికి మించి నేలనే గనపరచిరి!

"ఇంతేనా? కాదు ఇరువది వత్సరముల క్రిందటివరకును, ఈ ప్రాంతములకెల్ల మహావైభవమై యుండిన యూనగరమునకు

'సకల రోగాంకురములకును జన్మభూమియగుచున్నవి!" అని నా సహచరుడు చెప్పినప్పుడు, వర్తమాన స్థానిక ప్రభుత్వసంస్థ పరీక్షలచే నిక్కపు పట్టణముగా పేర్కొనబడిన పట్టణమని విషాదమందితిని. "మరి పురపాలక అధికారులేమి చేయుచుందురు?" అను నా ప్రశ్నకునకు, "వారికి పాపభూయిష్ఠములగు ధూళులమీద దృష్టియే లేదు!" అని యతడు చెప్పుచు నెల్లూరుకాలువను చూపించి, "దీనిమీద నిలిచి, యూర్ధ్వలోక నివాసులతో సత్వరప్రత్యుత్తరములు జరుపవలెనని నగరవాస్తవ్యుల మహావాంఛయు అద్భుతవిషయ పరిశోధనమున కెట్లైన తమ పురము ను ముందడుగు వేయింపజేసి తమ కీర్తిచంద్రికలు దిగంతములవరకు వ్యాపింపజేయవలెనని వారి యభీష్టము!" అని స్నేహితుడు చెప్పునప్పుడు, పక్కకందమున తేనెటీగలవలె ఝుమ్మని మ్రోగుచు దోమలు నన్ను చెక్కలవలె కుట్టగా, నేను కోపము పట్టలేక, "ఇంత దిక్కులేని పట్టణప్రభుత్వమేమిటి?" అని యంటిని. "ఇట్లు మసలవద్దు? వీరందరు తీవ్రజాతీయవాదులు కారా?" అను నా మిత్రుని మాటలు నా యాగ్రహమును మరింత రగుల్కొల్పెను. "ఇది విపరీతజాతీయులుగ నున్నదే!" యని నే వాక్యపటిమను అప్పుడే వినవచ్చిన "దొంగలున్నారు జాగ్రత!" అను హెచ్చరింపు పలుకులను గాలివాలిన కొని యులికిపడి నిద్రమంచి లేచితిని. ఆ మహాపురపాలక వర్గము వారు, తమ బరువుకాలువల పయియే నంతర్ధానమైపోయిరి! నాకేలు తమపనిచూపెగా, ఏ కొత్తపురపాలకుని చిరకాలవి రాకిక యుందుగా నవరాదు! దీపముచుట్టు పెరుగు పురుగులు కొన్ని నా ముఖము మీద వాలి తిరుగాడి కొచ్చినది వైలుబండి పైకెత్తగా, "దొంగలున్నారు జాగ్రత్త!" అను పెద్ద ... వెలుగున తేజరిల్లుచుండెను. బెజవాడస్టేషను వచ్చుటచేత, రాట పాదుల కోలాహలము మిన్నుముట్టుచుండెను. నేను రెయిలుదిగి కార్యాలయమునకు బయలుదేరితిని. ఇట్టి యసమగ్ర పురపాలకా పద్ధతులకును పనికొంగరవలెనని పన్నిహితములగు ... మైన మందుపాయని అందింపవలెను. ఇలలోని సంగతులు మననము చేసికొనుచు, పాఠకులారా!



## కావలెను

పశ్చిమగోదావరిజిల్లా, ఏలూరుతాలూకాబోర్డు పరిధిలోనున్న యూనియను పరిపాలింపబడిన రూరల్ డిస్పెన్సరీలో పనిచేయుటకు నెల 1కి 30-0-0 లు జీతముమీద వ్యక్తికి ఒక మంత్రసాని కావలెను. వీరు యోగ్యతలు గల గ మెట్రిక్ దరఖాస్తులు చేయవలెను. గవర్నమెంటువారు మంత్రసానులకు ఏర్పాటుచేసిన గ్రేడుగాని వారి వారి పదవులను చూచి పిమ్మట యూనియను దరఖాస్తులో వారి వారి యోగ్యతలు, వారికి యిదివరలోనున్న అనుభవము, వయస్సు, కులము మొదలైనవి వివరముగా తెలుపవలెను. దరఖాస్తులు ది 31-1-30 తేదీ సాయంకాలములోపుగా యూనియను చిరునామాకు చేరవలెను.

1 ఫ్రాక్లీ
3 గుండుగొలను
8 ధరం ...

బాదా వెయ్యన్నపంతులు,
ప్రెసిడెంటు,
ఏలూరు తాలూకాబోర్డు

# 21-1-1930 తేదీన కాకినాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సభయొక్క కార్యక్రమము

హాజరు 50 మంది సభ్యులు

## తీర్మానములు

1 అఖిలభారత కాంగ్రెసు సంఘ సభ్యత్వమునకు 1 శ్రీ వారు రాజారావుగారు, 2 కే॥ సుబ్రహ్మణ్యముగారు 3 మాడభూషి శ్రీనివాసాచారిగారు 4 గొట్టిపాటి లింగరాజుగారు 5 కే. కోటిరెడ్డిగారు యిచ్చిన రాజీనామాలను అంగీకరించుచూ 1 అయ్యదేవర కాళేశ్వరరావుగారు 2 [illegible] రాజుగారు 3 వి. వి. [illegible] గారు 4 [illegible] 5 కే॥ సుబ్రహ్మణ్యంగార్లను [illegible] ములలో ఎన్నుకొనబడినది.

3 (1) [illegible] కాంగ్రెసు చే గావింపబడిన తీర్మానమును [illegible] కాంగ్రెసు [illegible] [illegible] విమర్శించి [illegible] ప్రమింపబోవు శాసనోల్లంఘన విధానముంగూర్చి తగిన తోడ్పాటు నొసంగి మనవిధికర్తవ్యమును జరుపవలెనని యీసభవారు తీర్మానించుచున్నారు.

(2) లాహోరు కాంగ్రెసు తీర్మానానుసారముగా శాసనసభ్యత్వములకు రాజీనామాలనిచ్చిన కాంగ్రెసు శాసనసభ్యులనీ సభవారు అభినందించుచు, ఇంతవరకు రాజీనామా లివ్వని సభ్యులను [illegible] రాజీనామాల [illegible] శాసన సభా కాంగ్రెసుపక్షమువారి తీర్మానానుసారము మార్చి 17 వ తారీఖువరకు రాజీనామాల నివ్వకుండ నిలుపుచేయుట లాహోరు కాంగ్రెసు తీర్మానమునకు వ్యతిరేకమనియూ కావున వెంటనే అమలులోనికి వచ్చే రాజీనామాల నివ్వవలెననియు యీసభవారు తీర్మానించుచున్నారు.

ఉ॥ శ్రీ గోవిందాచార్లుగారు
ఆ॥ తె. విశ్వనాథముగారు
ఏకగ్రీవముగా అంగీకరింపబడినది.

(3) కాంగ్రెసుపక్షమున మద్రాసుశాసనసభకు అభ్యర్థిగా నిలబడి శాసనసభ్యులై కాంగ్రెసుపక్షసభ్యుల నాయకులై పిదప శాసనసభాధ్యక్షులైన చింతలపాటి వెంకటసూర్యనరసింహరాజుగారు లాహోరు కాంగ్రెసు తీర్మానానుసారముగా తమ శాసనసభాధ్యక్ష పదవికి వెంటనే రాజీనామా నివ్వవలసినదని యీసభవారు కోరుచున్నారు.

ఈ తీర్మానము ప్రకారముగా వెంటనే ఆయన రాజీనామా యివ్వనిచో [illegible] కార్యనిర్వాహకవర్గమువారు [illegible] నిర్ణయించుటకు అధికార మియ్యబడినది.

ఉ॥ [illegible] సత్యనారాయణగారు.
ఆ॥ అయ్యదేవర కాళేశ్వరరావుగారు.

వ్యతిరేకులు.—వెన్నేటి సత్యనారాయణ, కొండగడ్డ [illegible] రావుగార్లు
అధికసంఖ్యాకులచే తీర్మానింపబడెను

3 అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారు తీర్మానించిన ప్రకారము యీ నెల 26-వ తేదీని పిత్రై[illegible] స్వాతంత్ర్య తీర్మాన ప్రకటనోత్సవములు జయప్రదముగా జరిపించుటకు ఆంధ్రరాష్ట్రములోని జిల్లా, తాలూకా, గ్రామ కాంగ్రెసు సంఘములన్నియు వెంటనే తగిన ప్రయత్నములు చేయవలెననియు, ఆ మహోత్సవ సందర్భములనెల్ల [illegible] వీలైనంతవరకు యీ రాష్ట్రీయ కాంగ్రెసు కార్యస్థానమున కందజేయవలెననియు యీ సభవారు తీర్మానించుచున్నారు.

4 రాబోవు ఎన్నికలలో అఖిలభారత, రాష్ట్రీయ శాసనసభలకు అభ్యర్థులుగా నిలుచువారికి లాహోరు కాంగ్రెసు తీర్మానమును గౌరవించి తమ ఓట్లను ఇవ్వకూడదని ఈ సభవారు ఆంధ్రదేశములోని ఓటర్లను కోరుచున్నారు. మరియు అట్టి ఎన్నికలలో పాల్గొనకుండ ఓటర్లకు 1920 సంవత్సరములో వలెనే ప్రబోధము గావింపవలెనని జిల్లా కాంగ్రెసు కమిటీలను కోరుచున్నారు.

ఉ॥ అ. కాళేశ్వరరావుగారు
ఆ॥ తె. విశ్వనాథముగారు

(సవరణ) శాసన సభలనుగురించి లాహోరు కాంగ్రెసు చేసిన తీర్మానమునకు తరువాత ఏర్పడిన పరిస్థితులనుబట్టియు శాసనసభలలో వారిపదవులకు రాజీనామానిచ్చిన కాంగ్రెసు సభ్యులు [illegible] యా వన్మందియు అసంతృప్తిని [illegible] యుండుటచేతను, దేశములో జాతీయవాదులలో పలుకుబడిగల నాయకులనేకులు అనేమ్మదిని తెలిపియుండుటచేతను, ప్రజాభిప్రాయము మొత్తము మీద వారిక్కడ పనిచేయుట వారిని శాసనసభలలోనుండి బహిష్కరించుటకు నిముఖముగానుండుటచేతను,

ఇంతవరకు కాంగ్రెసు సభ్యుల నిముఖత్వమును చూపుటకును, వారిని కాంగ్రెసునుండి వెడలిపోకుండ చేయుటకును, స్వరాజ్యముకు కాంగ్రెసు పేరును పురస్కరించుకొనకుండ వారి స్వంత జవాబుదారీమీద శాసనసభలలోకూడ పనిచేయుటకు స్వేచ్ఛయుండునట్లు ప్రకటనగావించుటకు తగిన పద్ధతిని కోరవలెనదిగా అఖిలభారత కాంగ్రెసు కమిటీవారికి సిఫారసు చేయుచున్నారు.

ఉ॥ టం. ప్రకాశంపంతులుగారు.
ఆ॥ శ్రీ॥ రామదాసుపంతులుగారు,

ఈ విషయమై కొంత చర్చ అయినపిమ్మట అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సభ మూడి విధానమును నిర్ణయించే వరకును తీర్మానమును అపుడల చేయుట మైనది.

5 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యస్థానపు పనులు జరుపుటకుగాను శ్రీ చెరుకువాడ వెంకటనరసింహముగారిని గౌరవ సహాయ కార్యదర్శిగా యుండుటకు కోరడమైనది.

6 ఈ రాష్ట్రములో కాంగ్రెసు కార్యక్రమ ప్రచారములకు వలసినధనమును సమకూర్చుటకై యీ క్రిందివిధానమును అమలులోపెట్టి తద్వారా వచ్చే ఆదాయములో మూడవవంతు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమునకును, మిగతా రెండువంతులు ఆయాజిల్లా తాలూకా కాంగ్రెసుసంఘములకును చెందవలెనని యీ సభవారు తీర్మానించుచున్నారు. ఈ రాష్ట్రములోని కాంగ్రెసు సభ్యులం[illegible] యుండుటచేతను [illegible] ప్రకారము కాంగ్రెసు [illegible] మాటలంచెవిని యీ కాంగ్రెసుసంఘసభ్యులైనను [illegible] మను యావత్తుగాని, కొంతభాగము జిల్లాకుగాని, రాష్ట్రీయమునకుగాని మరియే కాంగ్రెసు కార్యమునకుగాని రాష్ట్ర కార్య నిర్వాహక వర్గమువారి యనుమతితో ప్రత్యేకవిరాళముగా నొసంగవచ్చును కాంగ్రెసుసభ్యులు చెల్లింపవలసిన [illegible]

రేట్లు:—సంవత్సరమునకు రు 300/-లు మొదలు రు 600/-ల వరకు వచ్చే ఆదాయముమీద నూటికి రు 1/-చొప్పున మన్నూ, సంవత్సరమునకు 601 ల 1200ల వరకు వచ్చే ఆదాయముమీద నూటికి రు 2/-, సంవత్సరమునకు 1201 ల 2500 వరకు నూటికి రు 3/-చొప్పునను, అంతకంటె యెక్కువ ఆదాయము వచ్చే వారు నూటికి రు 5/-ల చొప్పునను కాంగ్రెసునకు చందా చెల్లించవలెను. అయితే యిట్టి మొత్తము యే సంవత్సరము లోను రు 2000/-లకు నిర్బంధముగా మించవక్కరలేదు. ఇట్లు తమతమ చందాలు చెల్లించని కాంగ్రెసు సభ్యులు ఏ కాంగ్రెసు సంస్థయందునూ గాని పదవులు పొందజాలరు.

మరియు కట్టా గ్రామ కాంగ్రెసు సంఘ సభ్యులు చెల్లించే రు 0-4-0 లు చందాను ఆయా జిల్లా, తాలూకా కాంగ్రెసు సంఘములు రెండు భాగములుగా విభజించి పనులను చూచుకొనవలెను. కాంగ్రెసు సంఘమునకు పంపవలసిన భాగమును గాని కాంగ్రెసు చేరిగాని వుపయోగించుకొన వచ్చును ఇందులో రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమునకు యేమియు భాగమివ్వ నక్కరలేదు. ఈ తీర్మానమును అమలులో పెట్టుటకు ఆంధ్రరాష్ట్రములోని జిల్లా తాలూకా కాంగ్రెసు సంఘములవారు రండను కోరబడుచున్నారు.

ఈ సమయమున శ్రీ కాశీశ్వరరావుగారు అధ్యక్షులుగా యుండవలసినదని కోరి అధ్యక్షులయిన శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు దయచేసి వెళ్లినారు.

7. మాకిమసు ఆంధ్రుల కోరకవిఘటించి శ్రీయుత మధిగంటి జగన్నాధశాస్త్రిగారిని, వారు కోరుకొనిన వారిని యొకరిని రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు తమతరఫున పంపుటకును, వారికి కావలసిన మొత్తము 2 వేల రూపాయలను యీయదగువారు ప్రోగుచేయుటకును తీర్మానించ మైనది.

1. వెన్నేటి సత్యనారాయణగారు.
2. శివాజీ సుబ్బారావుగారు.
3. పురుషోత్తమ కోదండరామయ్యగారు.
4. మంగిపూడి పురుషోత్తమశర్మగారు.
5. తల్లాప్రగడ నరసింహ శర్మగారు.

చివరగా — ఈ సంగతి ఆంధ్ర స్థాయిసంఘమువారికి సిఫారసుచేయుచు శ్రీ జగన్నాధశాస్త్రిగారి ప్రయాణ ప్రయాసలు సఫలీకృతము కాగలవని ఈ సభవారు ఆశీర్వదించుచున్నారు.

ఈ సవరణతో అసలు తీర్మానము అంగీకరించబడి నది.

8 (క) ఆంధ్రరాష్ట్ర హిందూస్థానీ సేవాదళ స్థాయి సంఘమునకు ఈ క్రింది ముగ్గురు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యుల నెన్నుకొనడ మైనది. 1 శ్రీ దేశోద్ధారక కా. నాగేశ్వరరావు పంతులుగారు, 2. డా॥ బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యముగారు, 3. మంతెన వెంకటరాజుగారు.

(ఖ) ఈ క్రింది 5 గురు సభ్యులలో వొకరిని అఖిలభారత హిందూస్థానీ సేవాదళ స్థాయిసంఘము వారికి సిఫారసు చేయడ మైనది.—1 వల్లూరి రామారావుగారు ఏలూరు, 2 డా॥ కే. యల్ నరసింహారావుగారు రాజమండ్రి, 3. కాట్రగడ్డ మధుసూదనరావుగారు బెజవాడ, 4. కల్లూరి చంద్రమౌళిగారు, 5. తెన్నేటి విశ్వనాధముగారు విశాఖపట్నం.

౬॥ కూనముల్లూరి శివరామయ్యగారు
౭॥ మంతెన వెంకటరాజుగారు.

ఏకగ్రీవముగా అంగీకరించబడి నది.

9. ఆంధ్రరాష్ట్రము తరఫున రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు శ్రీ బులుసు సాంబమూర్తిగారు కారాగారము నుండి విడుదల కాగానే తగురీతిని స్వాగత మిచ్చుటకును, ఇరువదియైదు వేల రూపాయలకు తక్కువ లేకుండా ఒక నిధిని సమకూర్చి అర్పించుటకును యీసంఘ కార్యదర్శిగారికి అధికార మీయబడి నది. ఎచ్చట స్వాగత మిచ్చెదరో ఆ స్థలనిర్ణయమును కార్యదర్శికే అధికార మియ్యబడి నది సొమ్మును వసూలుచేయుటకు కార్యనిర్వాహక వర్గము వారు యీ సాంబమూర్తి నిధిని శీఘ్రముగా వసూలు చేయ వలసినదని కోరుచున్నారు.

# నెల్లూరుజిల్లా జమీందారీ రైతుల కోరిక

## కుమారరాజాగారి జిల్లా ప్రాతినిధ్యతాబాధ్యత

శ్రీ వెంకటగిరి కుమారరాజా సాహెబువారికి ఈ క్రింది విధముగా ఈనెల 14 తేదిన ఉత్తర మొకటి నెల్లూరుజిల్లా జమీందారీ రయితు సంఘముతరపున వ్రాయబడి యున్నది అయ్యా!

నెల్లూరుజిల్లా జమీందారీ రైతుల సంఘము యొక్క జమాస్థానమున పొదిలెయందును, దరిశియందును ఈనెల 2, 8 తేదీలలో జరుపబడిన రయితుల సమావేశమునందు ఆమోదింపబడిన కొన్ని తీర్మానములను ఇందువెంట పంపుచున్నాము. ఆ తీర్మానములోని, రయితుల ప్రార్థనలను గమనించి వారికి వీలైనంత సహాయము చేయుదురని మా విశ్వాసము.

ఇంతియుకాక చాలనుండి జమీందారీ రయితులు తమ కష్టములను స్వల్పముగా నయిన, నివారించుకొను ఉద్దేశ్యముతో మదరాసు శాసనసభయందు ప్రవేశపెట్టబడియున్న శ్రీ విశ్వనాథదాస్ మహాశయోగారి బిల్లుకు తాము సహాయపడి అది శాసన మగుటకు ప్రయత్నింగు దని ప్రార్థనను సమ్మకముతో నున్నారు. తమరు జిల్లాలోని జమీందారీ రైతులకూడ ప్రతినిధులుగా శాసనసభకు ఎన్నుకొనబడి యుండుటవలనను, ఎన్నికలకు ముందు తాము రయితుల తరఫున పనిచేయుదుమని కొంతమంది రయితులకు వాగ్దానము చేసియుండుటవలనను ఈ బిల్లు చర్చకు వచ్చినపుడు తమరు తమవోటును రయితుల కనుకూలముగా నివ్వుటయేకాక తమ పలుకుబడిని సహితము రయితుల మేలునకై ఉపయోగింపగలరని ప్రార్థన.

ఈనెల 24 తేది యాబిల్లు చర్చకు రానున్నదని తమకు తెలిసియే యున్నది. ఆసమయమున తమరు రయితులకు పూర్ణముగ సహాయము చేయుదురని మాకు తప్పక నమ్మకము. అట్లు చేయుటకు వీలుండని తమరు తలంచినయెడల ఆ విషయమైనను మా కు తెలుపుటకు ప్రార్థన. ఈ బిల్లు విషయమై తమ అభిప్రాయము స్పష్టముగా తెలిసికొనవలసినదని చాలమంది రయితులు జిల్లాజమీందారీ రైతు సంఘమువారిని కోరియున్నందువలన సంఘము తరఫున ఈ విన్నపము పంపుచున్నాము. కాని తమరు బిల్లునకు సహాయపడుటకు సంకోచింపరని యెంచెదము. అట్లు వీలు లేనియెడల ఆ విషయమునైన మా సంఘమునకు తెలుపుట తమ కనీసపు ధర్మమైయున్నదని విన్నవించుచున్నాము.

చిత్తగింపవలెను

పొనకా పిచ్చిరెడ్డి (బి. ఏ. బి. యల్.)

కార్యదర్శి.

పై విధముగా జిల్లా జమీందారీ రైతు సంఘ కార్యదర్శిగారగు పొనకా పిచ్చిరెడ్డి (బి. ఏ. బి. ఎల్.) గారు కుమారరాజాగారికి వ్రాసియుండిన శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టబడు 24 తేది అతి సమీపమునున్నను ఇప్పటికి జిల్లా ప్రతినిధిగా శాసనసభకు పోయియుండు కుమారరాజాగారు బదులు వ్రాసినట్లు గాని, ... సహాయము చేయబోవుదురని యూహింపుటకు యున్నది. ప్రాతినిధ్యతయొక్క బాధ్యత ఎట్టిదో ఆయ్యది ఈ విధముగా నిర్వహింపబడుట ఎట్టిదో ... గ్రహింతురని ... ఇప్పుడు ఈ ... తు ప్రచురించుచున్నాము.

## జమీందారీ రైతుపత్రిక

ఇప్పటికి ఆంధ్రదేశములో పలు జమీందారీ రైతులు ... మాల వెల్లడించుటకు జమీందారీ రైతుపత్రిక ఏదియు నుండి యుండ లేదు. నెల్లూరుజిల్లా రైతుసంఘమువారు అట్టి పత్రికను నిర్వహింపబూనుకొని తీర్మానించుకొనియున్నారు. నెల్లూరుజిల్లా జమీందారీ రైతుమహాసభ ఈ ఫిబ్రవరి నెలలో కూడుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఆరోజులనే ప్రథమ సంచికను ... సంకల్పము. జమీందారీ ప్రతినిధులు ... జమీందారీ రైతుపత్రికయొకటి ... తెలుపుచున్నాడు. కావున జిల్లాయందలి రైతులు చాలమంది వెంటనే పత్రికకు చందాదారులుగా నుండగోరి, వెంటనే సాంవత్సరికపు చందా రు 4-0-0 లను పంపి సహాయపడవలయుననీ, నెల్లూరుజిల్లా జమీందారీ రైతుల సంఘకార్యదర్శి శ్రీయుత పొనకా పిచ్చిరెడ్డిగారు ప్రకటించుచున్నారు.

## పండిత ఉమామహేశ్వర శాస్త్రిగారు

వీరు నెల్లూరు వర్ధమానసమాజము హాలులో నారు గైదు ఉపన్యాసములను జరిపిరనుట ఈవరకే చదువరులకు వీరు పత్రికద్వారా తెలిపియున్నను కడదినమున అప్పటి యథోచితము ప్రదర్శన మాయుము జరిగినది. ఇప్పుడు కేటదినముండి స్టోనుహౌసు పేట కన్యకాపరమేశ్వరి దేవాలయావరణమున ఉపన్యాసములు జరుగుచున్నవి. ... జరిగిన ఉపన్యాసములలోని విషయములే విశేషించి చెప్పబడుచున్నవి. వైశ్యులు ... నిశేషముగా సభకు వచ్చియుండిరి. రావుబహదూరు ... కృష్ణారావు పంతులుగారు, ... వెంకటసుబ్బారావు పంతులువారు ఇతరులు ఘనులు వచ్చియుండిరి. ప్రభుత్వము మత ముపై ఆశేషముగ కత్తిగాడి యుద్ధమునకు వచ్చుచున్నారని యూ, ఇట్టి సమయమున ఇట్టి ప్రచారము చాల ఆవశ్యకమనియూ, శ్రీ కృష్ణరావు పంతులవారు ...

(ప్రత్యేకవిలేఖరి)

# సమదర్శిని - "నాయుడుగారు"

1

"క, పరనిందయు నాత్మగుణో
త్కరపరికీర్తనముం జేయుగాం నుచితమె స
త్పురుషులకు?.................. ......భారతము"

అక్రమముగ నొక మహాపక్షనాయకుని సందర్భశూన్య ముగ సమదర్శిని దూషింప దొరకొనుట యెల్లరు గర్హింప దగి యున్నది. అయ్యది,ఆ పత్రికా నిర్వాహకుల కున్న అసూయను ఖ్యాపించునే కాని నాయుడుగారి నిష్కళంక జీవితమునకు, కళంక మాపాదింపజాలదు.

బ్రాహ్మణేతర ప్రజాహిత పత్రిక యను నామమునకే తుంచి, "బ్రాహ్మణేతర" శబ్దమును గుడిచివైచికొని, బయలు దేరుచున్న సమదర్శిని, నేడు పార్టీ నాయకుని రాజకీయ విధా నముపై తీర్పు దిద్దుటకైనను గుండె నిబ్బరము చేసికొని పక్షపత్రిక హోదా దాల్చినందులకు అభినందింపవలసి యున్నది. ఒక మార్గము, ఒక నిర్ణయము, ఒక సిద్ధాంతము, లేక స్వేచ్ఛావిహారము సల్పు సమదర్శిని, నెల్లూరు మహాసభానంతర మెన్నుకొనబడిన నాయకుని దూషించుటలోనైనను క్రమముతప్పక నొకమార్గము నవలంబించుచున్నందులకు సంతోషింపవలసి యున్నది

నెల్లూరు మహాసభకు అధ్యక్షుడుగా నున్నంతవరకు సమదర్శినికి కనబడిన నాయుడుగారి శక్తిసామర్థ్యములు నాయకుడైన మరుక్షణముననే పటాపంచలైపోయి, దొంగకు కొరగానివై పోయినవి.

"జస్టిసుపక్షమున సామాన్య సభ్యత్వమువందు కూడ బ్రాహ్మణులవారికి నసంఖ్యానుగుణ్యముగ ప్రాతినిధ్యార్హత ను బొందుట న్యాయము" అను అధ్యక్షుని అభిప్రాయమునకు మొదట శోకించు లాసనినది. నాయుడుగారు నాయకులైన పిమ్మట ఆ వాదమునకే కార్యసంఘము సూచించిన తీర్మానము నకు వ్యతిరేకముగ మాటలాడిరని నిందించుచున్నది.

"మాల్లి ప్రభువులె రాజే" పద్ధతియే శరణ్యమను మాత్రము మనమునం దిడుకొని తమ అగ్రాసనోపన్యాసమునందు ఆయా సమస్యల కడు జాగరూకతతో చర్చించియేపక్షాభిప్రాయములు కలవారికిని నొప్పికలుగకుండ నేటి పుష్పమునందలి మకరందమును గ్రోలుచందమున భాషించుట వారియందలి కౌశల్యము నకును, శాంతికమదమాది సద్గుణగరిమతకును, సమగ్రతకును నిదర్శనములని వారి యగ్రాసనోపన్యాసము విమర్శించుచు వారిని యుగ్గడించినది.నాయుడుగారు నాయకులైనపిమ్మట కార్యాలోచన ను అధ్యక్షుని యెన్నిక నను యముందును, పబ్లికు సర్వీసు కమిషను సభ్యత్వమును సిఫారసులలోను నాయుడుగా రవలంబించిన ఆ "రాజీ విధానమునకే" వారిని గేలి చేయుచున్నది "పార్లమెంటరీ టాక్టిక్సునందు దితర రాజ్యాంగ కర్తలందలి యే ప్రముఖునికి కూడ తీసిపోని నిశిత ప్రజ్ఞ గలవాడని" మునిస్వామి నాయుడు గారిని, నెల్లూరు సభ జరుగు సందర్భమున కొనియాడినది. నాయకుడుగ నెన్నుకొనబడిన పిమ్మట, ఆ ప్రజ్ఞతనిధిని దర్శించి పార్టీగోడు యేకరువు పెట్టనందులకు మందలించుచు, విలపించుచున్నది. ఇట్టిమార్పుకు కారణమేమి?

ఈర్ష్యయే దీనికంతకు ప్రధానబీజము. పార్టీ క్షేమమారసి నాయకుని వృత్తాంతము మార్చుటకుమాత్ర మీవ్యాసముల ప్రచురింప బడలేదు ఒక విధముగు కక్షీ, భరింపజాలని యీర్ష్యయంతయు కెగ్గలేదను ఉడుకుబోతుతనము, యీ దండయాత్రకు కారణములు. పార్టీ క్షేమ మారసినయే యీవిమర్శలు జరిగిన నాయకుడు తప్పక చెవియొగ్గవలసినదే. కాని, నాయకుడుగ నియమింపబడిన మరుక్షణమునుండియు సమదర్శిని తామసము వెళ్ళగక్కుచుండ, యీవిధా విమర్శలు సద్బుద్ధితో చేయబడిన వని చెప్పగలరా?

సమదర్శినియే జస్టిసుపక్ష పత్రికయగు నెడల, సమదర్శినికే ఆత్మగౌరవమున్న యెడల, సమదర్శినికి దుర్బుద్ధిలేనియెడల నాగేశ్వరరావుగారికి నాయుడుగారు వ్యక్తిపరముగ లేఖవ్రాసిరను కారణముననే "సత్యమ్ శివమ్ సుందరమ్" అను శీర్షిక క్రింద "శారదామూర్తి" యను మారుపేరుతో తలతోకలేని తీవ్రవ్యాసమును ప్రకటించుటకు సాహసించునా? నాగేశ్వరరావు గారి జీవితసంగ్రహమును వ్రాసి, పొట్టపోసికొనుట కభ్యస్తులై యున్న 'కొకవ్యక్తి మారుపేరుతో నాగేశ్వరరావుగారికి జాబు వ్రాయుట తప్పని మధ్యవర్తిత్వము చేయుచు, హేళనచేయుటమాద యీపత్రికానిర్వాహకులొనర్చుచున్న కుట్ర బయటపడుచున్నది. ఈ శారదామూర్తి ఆక్రోశము అంతటితోనైనను ఆగలేదు. జస్టిసుపత్రిక, రొండుపేరులు వచ్చేకముకు పిలువబడు నాయకులలిస్టు, సమదర్శిని ప్రచురించుచు, శారదామూర్తికి తెలిసిన యధార్థ ప్రకారము, పిలువబడు నాయకులలిస్టని నెరోడి, నాయుడుగారి పేరు మినహాయించి ప్రచురించినది. ఇది యేమి సూచించుచున్నది? పార్టీ క్షేమమా లేక యీర్ష్యయా?

కామముకొనిన, కాము ఖిలచెట్టిన పి. టి రాజనుగారికి కాకుండ, నాయుడుగారికి నాయకత్వము లభించుటయే యీర్ష్యకు కారణము తన బంధువులగు కుమారస్వామి శ్రేష్ఠికి, పబ్లికు సర్వీసు కమిషనులో సభ్యత్వము సంపాదించుటకు ప్రయత్నము నాయుడుగారు చేయకపోవుటయే, ప్రధానవ్యాసములలో తీవ్రవిమర్శలకు గురియగుటకు కారణము. ఇది పార్టీ క్షేమమా?

యజమాని యిష్టము వచ్చినట్లు, ప్రధానవ్యాసములు వ్రాయు సంపాదకవర్గముగల సమదర్శిని, యిట్టి పిచ్చివిమర్శలు నాయకునిపై కురిపించకుండునట్లు, జస్టిసుపక్ష నాయకులందరు యికముందైనను తగు కట్టుదిట్టములు చేసికొందురుగాక.

గూడవల్లి రామబ్రహ్మం చౌదరి.

# అస్పృశ్యుల దేవాలయ ప్రవేశము హిందూధర్మశాస్త్రాభిమతము

అస్పృశ్యతాదోషమును సంపూర్ణముగా నివారణచేయుడు

శ్రీయుత జమ్నాలాల్ బజాజ్‌గారి ప్రకటన

బొంబాయి, జనవరి 22 —కాంగ్రెస్ మహాసభ ముగిసిన తరువాత శ్రీయుత జమ్నాలాల్ బజాజ్ గారు బొంబాయి వచ్చి అస్పృశ్యతా నివారణమునుగూర్చి యీ క్రింది ప్రకటనమును గావించెను —కాంగ్రెస్ మహాసభ ముగిసినతరువాత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు సమావేశమై అస్పృశ్యతానివారణ సంఘముయొక్క కృషిని శ్లాఘించుటయే గాక యీ సంవత్సరముగూడ యథాపూర్వకముగ ప్రయత్నించవలసినదని కోరెను. ఈ సంవత్సరము కృషిసల్పుటకుగాను ఈక్రింది పెద్దలతోగూడిన ఉపసంఘ మేర్పరుపబడెను. అధ్యక్షుడు శ్రీయుత పండిత మదనమోహన మాలవ్యాగారు; ఉపాధ్యక్షుడు సేఠ్ జమ్నాలాల్ బజాజ్ గారు, సభ్యులు (1) సి రాజగోపాలాచారిగారు (2) శ్రీయుత బి జి. ఖేర్, బొంబాయిలో సొలిసిటరు (3) శ్రీయుత డి బి కేల్కర్, గుజరాత్ విద్యాపీఠముయొక్క ఉపాధ్యక్షుడు (4) శ్రీయుత యస్ డి దేవ్ పూనా, (5) శ్రీయుత ఘనశ్యామదాస్, కార్యదర్శి, స్వామి ఆనందుగారు.

సంఘముయొక్క ఆశయములు

అస్పృశ్యులను దేవాలయములలోనికి, పాఠశాలలలోనికి, రానిచ్చుటకును, బావులలో నీరు తోడుకొననిచ్చుటకును తీవ్రముగా ప్రచారము చేయుటకు ఈ సంఘము పూనుకొనును. మరియు వివిధరాష్ట్రములలో నీయాశయములు గల సంస్థల ప్రయత్నములను సమన్వయము చేయుటకుగూడా నీ సంఘము ప్రయత్నించును. ఇంతకుముందు కమిటీ చెప్పినంతవరకు రాష్ట్రీయసభలకు ప్రచారకుని బోర్డును సంఘమువారు నియమించెదరు.

ఇంతవరకు జరిగిన ప్రయత్నము

పోయినసంవత్సరము సంఘమువారు చేయగలిగిన పని లాహోరులో సమావేశమైన అ. భా. కా. సంఘమునకు నివేదించబడెను ప్రజలకు తెలియుటకుగాను అది యిప్పుడు పత్రికలలో ప్రకటించబడినది. దానిని చదువుటవలన అస్పృశ్యతా నివారణకై యెట్టిఫలవంతమగు ప్రయత్నము గావింపబడెనో తెలియగలదు పాఠశాలలలోనికి అస్పృశ్యులను రానిచ్చుటకును, దేవాలయములలోనికి వారిని రానిచ్చుటకును ప్రయత్నములను గావించి, చాతుర్వర్ణ్యులగు హిందువులకు ఈ సమస్యయం దభిమానముగలిగించిన హిందువులకందరికి నేను వందనము లర్పించుచున్నాను. బొంబాయిలోను, కరాచీలోను హిందువులు గావించిన కృషి యెంతయు పేర్కొనదగినది. అస్పృశ్యత మరల తలచూపకుండ నివారించుటకును, దేవాలయములలోను, ఇతర స్థలములయందును అస్పృశ్యులను మిగతవారితోపాటు చూచుటకు మ వారు చాల తీవ్రముగ కృషి చేసిరి

అస్పృశ్యులు . దేవాలయప్రవేశము

అస్పృశ్యులను దేవాలయములలోనికి రానిచ్చుటను గూర్చి యిటీవల తీవ్రచర్చ జరిగినది ఇట్లు రానిచ్చుటయే న్యాయమని స్పష్టముగా నుండవలెనని తెలివితేటలు గల హిందువులకు గూడ తోచుచున్నది. ఈ విషయమై యీ దేశము హృదయపూర్వకముగ కృషి చేయవలెను. అస్పృశ్యతా నిర్మూలనము కావలసినదని కోరుచున్న వారికి ఆపత్కాలమునందు భారతీయుల మత విజ్ఞానము ప్రకటించు సీదేవాలయములలోనికి అస్పృశ్యులను రానిచ్చుటయే ఉత్తమమార్గము. హిందువులను దేవాలయములలోనికి రానిచ్చుటలో తప్పేమియు లేదనిగా మన ధర్మమును, మన దేవాలయములలో నమపరించు పద్ధతులను పూజించుచున్న హిందువులందరకు రానిచ్చుట హిందూ ధర్మశాస్త్రము ఎన్నటికిని యొప్పుకొనును కావున పోయిన సంవత్సరము అస్పృశ్యులతో సహా హిందువులందరకును దేవాలయ ప్రవేశము నంగీకరించిన దేవాలయ ధర్మకర్తలకు నేను వందనము లర్పించుచున్నాను. శ్రేష్ఠులగువారి మార్గమును యీ సంవత్సరమున చాలమంది అనుసరించెదరని కోరుచున్నాను.

నిమ్నజాతుల ప్రబోధము

ఇటీవల దేశములో జరుగుచున్న నిమ్నజాతులవారి కదలికలు చూడగా నిమ్నజాతులలో కలిగిన ప్రబోధము వ్యక్తమగుచున్నది. మన సోదరులలో కలుగుచున్న యీ ప్రబోధము కోరదగినది న్యాయమగు తమహక్కులను ఒప్పించవలెనని వారు చేయుచున్న తీవ్రప్రయత్నములు, వారియాతురత ప్రశంసింపదగినది. కాని ఈ ప్రయత్నమునందు వారు కోపము ప్రకటించి తమ యాశయములను భగ్నము చేయు పద్ధతు లవలంబింపకుందురుగాక. ప్రస్తుతము ఈ అస్పృశ్యులు తమసంఘములోనున్న లోపములను సవరించుకొని దేవాలయ ప్రవేశసమస్యను పరిష్కరించుటకు చాతుర్వర్ణ్యములవారికి సహకరించవలెనని కోరుచున్నాను

హిందూమహాజనులకు విజ్ఞప్తి

ప్రస్తుత హిందూ ధర్మమునందు అస్పృశ్యతాదోషమెంతయసంగతమైనదో విచారించి ఈసంవత్సరము చాతుర్వర్ణ్యములవారు ఆ దోషమును నిరాకరింప తీవ్ర ప్రయత్నములు గావించవలెనని కోరుచున్నాను భారతీయుల మహాదాశయము లుప్పొంగి, ఫలవంతమగు ప్రయత్నములను దేశీయులు ప్రారంభించియున్నారు కోట్లకొలది భారతీయుల ప్రతినిధులమని చెప్పుకొను మనము, మన జన్మహక్కగు స్వాతంత్ర్యము కోరునప్పుడు మన సోదరుల హక్కులనుగూడ గమనించి వారికి న్యాయమును ప్రసాదించెదముగాక. తరతరములనుండి కల్పితమై పెరిగి పెద్దదైన ఈ దురాచారమును నిర్మూలము గావించుట మన పవిత్రధర్మమై యున్నది.

# మద్రాసు కార్పొరేషన్ నోటీసు

ఏప్రిల్ మొదటితేదినుండి ప్రారంభమగు 1930 సం॥ మునందు కార్పొరేషను స్టోరులందు ఈదిగువ తెలుపబడిన సామానులను సరఫరా చేయుటకు టెండరులను పంపుకొనవలెను. సదరు టెండరులు మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారిచే 17-2-1930 తేది సోమవారము సాయంత్రము 3 గం టలవరకు పుచ్చుకొనబడును.

సెక్షన్ 'A' { I ఇనుము, ఎంజనీరింగు; II కొంకుట్లు, ఎంజనీరింగు; III [illegible] }

సెక్షన్ 'B' { I లోహములు; II చిల్లరవస్తువులు }

సెక్షన్ 'C' { I ఆసిడ్లు, రసాయనములు; II రంగులు, వార్నిషు [illegible]; III పప్పులు, [illegible] వగైరాలు; IV స్పిరిట్లు }

సెక్షన్ 'D' { I ఉపకరణములు (కోసినవి & కోయనివి) మొదలైనవి; II కట్టడమునకు కావలసిన సామానులు; III చిల్లరసామానులు; IV [illegible] }

మునిసిపల్ ఖజానాలో రూ 100 లు చెల్లించి, సదరు రసీదుతో లేక రూ. 500 నోట్లను టెండరుతో పంపుకొనవలెను.

రెవిన్యూ ఆఫీసరుగారికి 8 అణాలుకొట్టు టిక్కెట్టుకు రూ 12 లు చెల్లించిన, ముద్రింపబడిన టెండరుఫారములు, షెడ్యూలు, కంట్రాక్టుల పొందవచ్చును.

రిప్పన్‌బిల్డింగ్సు మద్రాసు, 22-1-1930 — ఇ కార్ట్‌స్టైల్, కమీషనరు





# సుభాషచంద్రబోసుగారి శిక్ష

గాంధిమహాత్ముని తంతివార్త

నేను బోసుగారు మున్నగు మిత్రుల కందరికి వభినందించుచున్నాను. వివరములను, ముందు చేయవలసిన పనిని తెలుపగోరెదను అని మహాత్ముడు తంతివార్త నంపెను. (ఫ్రీ ప్రెసు)

# బిపిన్‌పాలుగారు బెంగాల్ గవర్నరుగారితో సంభాషించుట

లాహోరు కాంగ్రెస్‌సభా తీర్మానములనుగూర్చి వర్చ

సంపూర్ణస్వాతంత్ర్యోద్యమములో పాలుగారికి నమ్మకము లేదు

కొద్ది రోజులక్రిందట శ్రీయుత బిపిన్‌చంద్రపాలుగారికిని బెంగాల్ గవర్నరుగారికిని జరిగిన సంభాషణమును గూర్చి జనవరి 22 తారీఖున ప్రచురింపబడిన అడ్వాన్సు పత్రిక యిట్లు వ్రాయుచున్నది.

ఇటీవల శ్రీయుత బి సి. పాలుగారు బెంగాల్ గవర్నరుగారిని కలిసికొని ముచ్చటించినప్పుడు భారత శాసనసభలో ప్రభుత్వనియోజిత సభ్యత్వము నంగీకరింపవలసినదని గవర్నరుగారు పాలుగారిని కోరిరి, కాని వృద్ధిదోషము వలన శాసనసభ్యుడగుటకు తనకిష్టము లేకపోవుటచే పాలుగారు సభ్యత్వమును నిరాకరించిరి. లాహోరు కాంగ్రెసు మహాసభలో వామోదింపబడిన స్వాతంత్ర్య తీర్మానమునుగూర్చి పాలుగారిని గవర్నరుగారు ప్రశ్నించిరని తెలియుచున్నది లాహోరు కాంగ్రెసు తీర్మానముల ఫలిత మేమగును? అని గవర్నరుగారు పాలుగారిని ఆతురతతో ప్రశ్నించిరి స్వయముగా తనకు సంపూర్ణస్వాతంత్ర్యోద్యమమునందు నమ్మకము లేకపోయినను లాహోరు తీర్మానమువలన కొంత ఫలితముండునని పాలుగారు బదులుచెప్పిరి అప్పుడు ప్రభుత్వమువారేమి చేయవలెను? అని కూడ గవర్నరు ప్రశ్నించెను.

ఈ ఉద్యమమును పాటింపవద్దని బిపిన్‌చంద్రపాలుగారు గవర్నరుగారిని కోరిరి కాని దేశ సలహాదారుల సలహా వలన చిట్టచివరకు ప్రభుత్వమువారు [illegible] నము చేయగలరు గవర్నరుగారు అప్పుడు జాతీయవాదులు సలహాదారులు మరింత యుద్యమము నేర్పరచగలరని పాలుగారు చెప్పిరి.

జాతీయపత్రిక లేమింటేని ముసలితనమున తాను ఇంగ్లీషు పత్రికలలో తనయభిప్రాయములు వెల్లడించేయవలసివచ్చినందులకు పాలుగారు దుఃఖమును ప్రకటించిరి అందుపై, జాతీయ పత్రికను స్థాపించుటకు మూలధన మెంతకావలెనని గవర్నరుగా రడిగిరి. (హిందూ)

# సర్ సెత్నాగారి ఉపన్యాసము

అధినివేశస్వాతంత్ర్యమును వెంటనే యొసగవలెను

దేశములోని వివిధ పక్షములవారి యేర్పాటు ప్రకారము బొంబాయిలో ప్లానెటేరియాహాలులో జరిగిన సభకు సర్ ఫిరోజ్ సెత్నాగా రధ్యక్షత వహించిరి కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలండు, దక్షిణాఫ్రికా దేశము లెట్టి స్వపరిపాలనము ననుభవించుచున్నవో అట్టి స్వపరిపాలనముకే భారతదేశముకూడ ననుభవింపవలెనని మేము మొదటినుండియును కోరుచుంటిమి. ఇప్పుడుగూడ నిశ్చయముగా దానినే కోరుచున్నాము ఇదియే మేము కోరుచున్న పరిమాణము రౌండుటేబిలు సభలో ఆలోచింపబడవలసిన విషయములలో వెంటనే అధినివేశ స్వాతంత్ర్యము నొసంగెదము విషయము విధానమునకు సంబంధించినదని మేము విస్పష్టముగ తెలిపియుంటిమి భారతదేశము ప్రాచీనకాలమున జగద్విఖ్యాతమై యుండెనని వినుచుందుము చరిత్రనుగూడ నాకు తెలియజాలదు. కొన్నికొత్త సిద్ధాంతములను పూర్వము పాశ్చాత్యదేశము లన్నిటికంటెను గూడ భారత దేశమే అత్యధికమగు నాగరకతను కలిగి యుండెను కాని అట్టి ఓర్పుతో కొన్ని శతాబ్దములపాటు అభివృద్ధి పూర్తిగా స్తంభించినది అనగా పాశ్చాత్య దేశములు క్రమక్రమముగా వర్ధిల్లి వృద్ధి నొందసాగెను. మనము క్రమముగా దిగజారపోతిమి కావున మనము మరల పైకి లేవవలెనన పాశ్చాత్యదేశములకు తోడ్పడ దగుటేగాని కాంగ్రెసువారు కోరినట్లు ఆదేశములతో సంబంధమును త్రెంపుకొనగూడదు. అని సర్ ఫిరోజ్ సెత్నాగారు నుడివిరి. (ఫ్రీ ప్రె.)

## హిందూహైస్కూలు సుబాలకసభ
## తిరువళ్లిక్కేణి

పై సభవార్షికోయాజమాన్యమున శుక్రవారము (24-1-30) సాయంత్రము 3-45 గంటలకు శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మ గారు "చరిత్రపరిశోధన, చారిత్రక పరికరములు" అనువిషయమును గూర్చి ఉపన్యసించిరి.

పండిత ఈ భావ్యకాచార్యులుగారు అధ్యక్షత వహించిరి

ఉపన్యాసకులు

ప్రస్తుత హిందూదేశచరిత్రయందు పూర్వకాలపు సాంఘిక రాజకీయాభివృద్ధులను, అభిప్రాయములను సరిగా తెలుపు చరిత్ర గ్రంథములు లేవనియు అందుచే హిందూదేశచరిత్ర పరిశోధన ఆవశ్యకమైనదనియు చెప్పిరి చరిత్ర ఏ రాజు ఎప్పుడు పరిపాలించినాడని చెప్పుట అంత అవసరముకాదనియు, అప్పటికాలమందలి జనుల సాంఘిక, రాజకీయ, ఆర్థికస్థితులను తెల్పుచు అవి కాలక్రమమున ఎట్లు మారినవని చెప్పుటయే ముఖ్యమనిరి

చరిత్రపరిశోధనయందు, చరిత్రవాఙ్మయము, శాసనములు, నాణెములు చాల సహకారిగానున్నవనియు, చరిత్రశోధన చాలవరకు వీనిమీదనే ఆధారపడియున్నదనియు చెప్పిరి

చరిత్రవాఙ్మయము మూడు విధములు.

మొదటిది పురాణములు, రాజావళులు వీనివలన పూర్వరాజుల కాలమందు దేశస్థితి కొంతవరకు తెలియుచున్నది మరియును రాజులయొక్క పూర్వుల పేరులును, వారు ఏ దేశమును పరిపాలించినదియుకూడ తెలియుచున్నది.

రెండు ఫాహియాన్, మార్కోపోలో మొదలగు విదేశయాత్రికులచే రచింపబడిన పుస్తకములు కొంతవరకు దేశమందు ఆకాలమందలి స్థితులను తెలిసికొనుటకు సహాయము చేయుచున్నవని చెప్పిరి. తరువాత చరిత్రగ్రంథములు, ఉదాహరణములు. పల్నాటిచరిత్ర కాటంరాజుకథ రాజతరంగిణి మొదలగు గ్రంథములు

దేవాలయమందలి శాసనములు

— వీనివలన పూర్వకాలమందలి ఒక్కొక రాజు ఎప్పటినుండి ఎప్పటివరకు పరిపాలించినారనునంతి కొంతవరకు తెలియుచున్నది శాసనములు రాజులచేతనేగాక ప్రజలచేత గూడ నెలకొల్పబడినవనిరి ఇట్టివి దేవాలయములందు చాలకలవు అట్లు నెలకొల్పుటకు కారణము ప్రజలు దైవభక్తి గలవారనియు గుడియందు దీపముపెట్టి చాల పుణ్యమను నమ్మకము గలవారగుటచే గుడులయందు తమ పేరులతో దీపములు పెట్టుటకుగను వారి శక్తి ననుసరించి ఆవులను గొఱ్ఱెలను, గేదెలను, మేకలను గుంపులుగా ఇచ్చుచుండిరి. అట్లు అప్పట నివసించు ఒక గొల్లవానికిచ్చుచుండిరి. వాడు నెయ్యినిమాత్రము గుడికిచ్చుచుండవలెను వాడు సరిగా ఇచ్చునది లేనిది దేవాలయ ఉద్యోగములకును గ్రామ పంచాయితీలకును, రాజునకును తెలిసికొనుగొనుటకై ఈ శాసనములు నెలకొల్పిరి అందు అప్పటి రాజు పేరును,ఆశాసనమును ప్రతిష్ఠించిన సంవత్సరము తిథి అన్నియు వ్రాసిరి.

ఇట్టి శాసనమువలన ఒక రాజు ఎంతకాలము పరిపాలించునదియు తెలియుచున్నది ఇట్టి శాసనములు కంచి, సింహాచలము, మధుర మొదలగు అనేక ప్రదేశములందున్నవి. శాసనములు ఎక్కువ రాగిరేకులమీదనున్నవి. ఇవే తామ్రశాసనములు, శిలలమీద వెండి కొన్నిచోట్ల బంగారమందుకూడ కలవు. కాని, మొదట రెండే ఎక్కువ.

నాణెములవలనకూడ పూర్వరాజులచరిత్ర తెలియుచున్నది. వానియందలి విగ్రహము, భాష మొదలగునవి చాలవరకు సహాయము చేయుచున్నవనియు మొదలగువిషయములను విపులముగా సుమారొక ఘంటకాల ముపన్యసించిరి

ఉపన్యాసకులకును, అధ్యక్షులకును కృతజ్ఞతావందనము లర్పించుటతో సభ ముగిసెను.

ఆంధ్రపత్రిక
1930-వ సం॥ జనవరి 25-వ తేది
శనివారము

# పూర్ణస్వరాజ్య దినోత్సవము

ప్రపటమము నుండియు హిందూదేశ చరిత్ర యందు, నూతనాధ్యాయము ప్రారంభమగును. లాహోరు కాంగ్రెసు మహాసభ పూర్ణస్వరాజ్య తీర్మానము నంగీకరించి, శాసనసభల బహిష్కారము ప్రథమ సోపానముగ నిరూపించెను. ఆ తీర్మానము ప్రజల కెల్లరకును తెలియుటకుగాను, నేటి దినము పూర్ణస్వరాజ్యోత్సవమును జరుపవలెనని కోరెను. అనగా, ప్రజలు నిర్మాణకార్యక్రమము నందు నిమగ్నులై స్వరాజ్య సంపాదన దీక్షను గైకొనవలెను. మరియు పూర్ణస్వరాజ్య పతాకమును సర్వత్ర నెగురవేయుడు. ఒకమారు నెలకొల్పిన పతాకమును మెచట క్రింది దింపకుండ జూడవలయును. సాయంకాలము జరుగు సభలలో పూర్ణస్వరాజ్య ప్రకటన గావించుట యవసరము. అందు నిమిత్తము ఉపన్యాస ప్రసంగములతో పనియుండదు. కాంగ్రెసు వర్కింగు కమిటీవారు ప్రచురించిన తీర్మానమును చదివి దానిని వివిధ గ్రామములును పట్టణములును ఆమోదించిన చాలును. తీర్మానమునందే పూర్ణ స్వరాజ్యమును కోరుటకు గల కారణములు స్పష్టముగ వివరింపబడినవి. అందుచే తీర్మానపఠనము గాక ఇతర ప్రసంగములతో పని యుండదు. ప్రజల నిశ్చయము వెల్లడియై కాంగ్రెసు ఆదేశమును నిర్వహించుటకు ప్రజలు సంసిద్ధత జూపుచో, స్వరాజ్యస్థాపన గలుగుట కెంతకాలమో పట్టదు.

అద్వితీయపురుషోత్తము డగు గాంధిమహాత్ముడు కాంగ్రెసునాయకత్వము వహించియున్నాడు. దౌర్జన్య రహితమార్గముల ద్వారా ప్రజలను గమ్యస్థానము జేర్చుటకు సమకట్టియున్నాడు. ఇందుకుగాను ఏయే మార్గముల నవలంబించునో మహాత్ముడింకను ప్రకటింపలేదు. సత్యాగ్రహాశ్రమమునందు ఏకాంతధ్యాననిమగ్నుడై, మహాత్ముడు ఈ విషయమై యాలోచించుచున్నాడు. దైవప్రసాదమునకై వేచియున్నాడు. అహింసకు భంగము కలుగకుండ, కార్యఫలసిద్ధి చేకూరు విధానమును విచారించుచున్నాడు. ఇందు నిమిత్తమై తన తపశ్శక్తి నంతయు ధారపోయుచున్నాడు. మహాత్ముడేమని నిర్ణయించునని నాగరిక ప్రపంచమంతయు కనుగొని వేచియున్నది. మహాకవి రవీంద్రుడు వెడలి, మహాత్ముని ఈ విషయమై ప్రశ్నించెను. మహాత్ముని ప్రత్యుత్తరమును చిన్నటివము ప్రచురించియుండిరి. మహాత్ముని సందేశము వెలువడు లోపల, భారతీయులు కాంగ్రెసు విధించిన కార్యములను శ్రద్ధతో నిర్వహించుట యవసరము. కాంగ్రెసునకు శాసనసభ్యులందరును రేపటిలోపుగ నయినను, తమ రాజీనామాలనుపంపి, తిరిగి ఎన్నికలకు నిలువకుండుటకు నిశ్చయించుట యవసరము. కాంగ్రెసు గౌరవమును కాపాడుటకును, పూర్ణస్వరాజ్య వాతావరణము గల్పించుటకును యింతకన్నను ఫలప్రదమగు మార్గ ముండదు.

శాసనసభల ద్వారా పూర్ణస్వరాజ్యము బడయ వీలగునని, వాదించువా రుండజాలరు. అధినివేశ స్వాతంత్ర్యసిద్ధికి యివి కొంతవర కయినను తోడ్పడునేమోగాని, పూర్ణస్వరాజ్య లక్ష్యము జేరుటకు శాసనసభలతో ప్రసక్తి యుండజాలదు. ప్రజాశక్తిపైననే భావ్యభివృద్ధి ఆధారపడును. ప్రజాశక్తి వికసింపవలెనన్న, శాసనసభలకు వెలుపలనే పాటుబడవలయును. జరిగిన అన్ని బహిష్కారములును జరుగవలయును. లేకున్న శాసనసభల బహిష్కారమును జరుగగూడదను వాదమునం దెట్టి సారము లేదు. అన్ని బహిష్కారములును క్రమాంతరముల వెంబడి జరుగుట యవసరమే యయినను, దేశస్వాతంత్ర్యమునకై వినియోగపడు ననుభ్రమను గల్పించి, పరాధీన భావవ్యాప్తికి తోడ్పడుచున్న శాసనసభలను వెంటనే విడనాడుట కనీస ధర్మమని, కాంగ్రెసు సభ నిర్ణయించెను. 1920 సంవత్సరమునాటికన్నను, శాసనసభల బహిష్కార మీనాడు మరి యెక్కుడవసరమగుచున్నది. అందుచే పూర్ణస్వరాజ్యదినోత్సవము నాటికి, బహిష్కారము పూర్తియగుట గౌరవప్రదము. రేపటిదినము ఆసేతు హిమాచల పర్యంతము గావింపబడు పూర్ణస్వరాజ్య తీర్మానములు ప్రజల నిశ్చయమును వెల్లడిజేసి, వారి సంకల్పమును బలపరుప గలవు. గమ్యస్థానము జేరుటకు ప్రజలు కృతనిశ్చయులై యున్నారని వెల్లడియగును.

ఎట్టి విషమ పరిస్థితులలో నయినను ప్రజలు దౌర్జన్య రహితమార్గముల నవలంబించుటకు నిశ్చయము జూపవలయును. అహింసాపద్ధతులను దేశము విడనాడుచో, ఉద్యమ ప్రాశస్త్య మడుగంటును. దౌర్జన్య రహితమార్గము నవలంబించినపుడయినను, ప్రజలను నిర్బంధము లెదుర్కొనుచుండునని యూహింపవచ్చును. పూర్ణస్వరాజ్యోత్సవ దినమునకు పూర్వమే సుభాషచంద్ర బోసుతో గూడిన పన్నెండుమంది కాంగ్రెసు ప్రముఖులు సంవత్సర కారాగృహ శిక్షకు పాత్రులగుట జూడ, నూతనోద్యమముపై నిర్బంధ ప్రయోగ మారంభమయ్యెనని యూహింపవచ్చును. శాసనోల్లంఘన మింకను ప్రారంభము గాకున్నను, రేపటిలోపునే, ప్రబల నిర్బంధప్రయోగము జరుగునని, స్టేట్సుమను పత్రికా ప్రతినిధి దెలుపుచున్నాడు. బ్రిటీషు పత్రికలు తీవ్ర నిర్బంధమును పురికొల్పుచున్నవి. సుభాష చంద్రబోసు ప్రభృతులను శిక్షించిన మేజిస్ట్రేట్టు నభినందించుచు, వ్యక్తుల హోదాను పాటింపక అందరను నిర్బంధింప వలయునని మార్నింగుపోస్టు పత్రిక కోరుచున్నది. గాంధి మున్నగు అతివాదుల నింకను నిర్బంధింప నందులకు డెయిలీ మెయిలు పత్రిక ఇండియా ప్రభుత్వమును దూరుచున్నది. ఈ పత్రికల ఎచ్చరికలు సఫలము గాకమానవు.

కాని ఒక్కసంగతి నీ పత్రికలు మరచుచున్నవి. నిర్బంధ ప్రయోగము ప్రజల వాంఛల నెన్నడును అణచివైచియుండలేదు. అందుకుమారుగ, వానిని మరింత యధికముగ వ్యాపింపజేయుటకు తోడ్పడుచుండెను. ఈమారును అటులనే జరుగక మానదు. సుభాషచంద్రబోసు నిర్బంధము వంగదేశమున గలిగించిన యుత్సాహమే, ఇతరనాయకుల నిర్బంధము వలనను, ప్రజలలో గలుగక మానదు. నాయక రహితమగు యుద్యమమునకు కొంత నిరోధము గలుగుట సహజమే యయినను, శాశ్వత హాని గలుగజాలదు. కొంతవరకీ యుద్యమములు క్షీణించినటుల గనుపించినను, మరల ద్విగుణీకృత శక్తితో బైకివచ్చుట, అనుభవైకవేద్యము. పూర్ణస్వరాజ దినోత్సవము దేశమందంతటను జయప్రదముగ జరిగి, శాంతిమార్గములద్వారా పూర్ణస్వరాజ్యము జేరుటకు, భారతీయులకు తోడ్పడు గాక!

## రాజప్రతినిధి ప్రసంగము

రాజప్రతినిధిగారు భారతశాసనసభలో నేడు గావించిన ప్రసంగమునందు, అధినివేశ స్వాతంత్ర్య లక్ష్య ప్రకటనోపయోగమును సూచించిరి. కాని, దేశము తక్షణ స్వాతంత్ర్యసిద్ధి గోరెను గాని, దూరాదర్శమును గాదు. మితవాదులయినను అధినివేశస్వాతంత్ర్యమును దూరాదర్శముగ భావించుటలేదు. రస్సెలు ప్రభువుగారి ప్రసంగము ఈ విషయమై గల ఆశను బూర్తిగ పోద్రోలెను. రౌండుటేబిలు సమావేశ మీ విషయమును విచారించి, దీని కనువగు విధానమును తయారుజేయు ననునమ్మక మేర్పడదయ్యెను. అందుకు సంబంధించిన వాగ్దానము వెలువడ దయ్యెను. రౌండుటేబిలు సమావేశ నిర్ణయమును, బ్రిటీషు ప్రభుత్వమువా రంగీకరించెద రను నిశ్చయము లేదనియు, అంత్యనిర్ణయము ప్రభుత్వమువారిపైనను, పార్లమెంటు సభపైనను నిలిచి యుండు ననియు, రాజప్రతినిధిగారు పలికిరి. గాంధి, నెహ్రూగార్లు, రౌండుటేబిలు సమావేశము నంగీకరింపకుండుటలో వివేకము జూపిరని స్పష్టమగుట లేదా? నిరర్థకమగు నీసమావేశమున పాల్గొనుటవలన, ఎట్టి ప్రయోజన ముండదని విదితమగుట లేదా? రౌండు టేబిలు సమావేశము విషయమున, రాజప్రతినిధిగారి భావమునకును, నాయకుల భావమునకును వ్యత్యాసము చాల గలదని విదితమగుచున్నది. ఈ సమావేశము కేవల సలహాసంఘముగ మాత్ర ముండును. అంతియ గాని, సమావేశనిర్ణయములు ఫలించునను నిశ్చయ ముండజాలదు. ఇట్టిసందర్భములలో కాంగ్రెసు సభ్యులు, పూర్ణస్వరాజ్యసంపాదనకై యావచ్ఛక్తిని వినియోగించుటకన్నను వేరుమార్గ ముండదు. గాంధిమహాత్ముడు సూచించినటుల, కాంగ్రెసు వేరు విధముగ నిర్ణయింప వీలులేకపోయెను. రాజప్రతినిధిగారి ప్రసంగము మితవాదులలో నయితము ఆశాభంగము కలిగింపకమానదు. రాజప్రతినిధిగారీ విషయమున నిస్సహాయులై యుండవచ్చును. వీరు పద్మావధరితులై యుండవచ్చును. కాని, హిందూదేశమున కందువలన లాభము గనుపింపదు. రౌండు టేబిలు సమావేశప్రభ తొలగిన పిమ్మట నయినను, ఇతరపక్షములవారు కాంగ్రెసుతో చేతులుగలిపి స్వాతంత్ర్యసిద్ధికై పాటుపడెదరేమో చూడవలయును. రాజప్రతినిధిప్రసంగము, లా అర్థ

రుల రక్షణ నిర్బంధప్రయోగమును సూచించుచున్నది. కాని, హిందూదేశస్వాతంత్ర్యోద్యమ మిట్టి నిరోధములను దాటి త్వరలో గమ్యస్థానము జేరునని నమ్మెదము.

## నౌకల నెవరు తగ్గించెదరు?

లండనులో జరుగుచున్న నౌకానిర్ణయ సమావేశములో, వివిధ దేశ ప్రతినిధులును గావించిన ప్రసంగముల గాంచిన, నౌకలను తగ్గించుకొనుట కెవరును సంసిద్ధులుగ లేరని, యూహింపవలసివచ్చును. ఇంగ్లండు తరపున ముచ్చటించుచు, బ్రిటీషు ప్రజలు ప్రపంచమునందలి వివిధ ప్రాంతములలోను నివసించుచున్నారనియు, అందుచే వారిని కాపాడవలసిన భారము బ్రిటీషు ప్రభుత్వముపైన యున్నదనియు, బ్రిటీషు నౌకాదళమును అన్ని సముద్రముల పైనను నెలకొల్పవలయుననియు, ఒక్కచోటనుంచుటకు వీలు లేదనియు సముద్రము లేకున్న ఇంగ్లండు నిలువజాలదనియు, సముద్రాధికారమున కెట్టిభంగము కలుగదను విశ్వాస మేర్పడుట యవసరమనియు, మాక్డనాల్డుగారు బలికిరి. హిందూదేశ ప్రతినిధియగు సర్ ఫటల్జీగారు లేనికాని ప్రసంగముగావింపక మౌనము వహించి నందులకు వారి నభినందింపవచ్చును. ఐరిషు ప్రతినిధి గూడ మాటాడలేదు. ఇటలీ ప్రతినిధియగు సీనియర్ గ్రాండీగారు, సయితము తమ నౌకలను తగ్గింప వీలులేదనిరి. ఇటలీ గూడ సముద్రముపైననే ఆధారపడియున్నదట. తమకు గావలసిన పదార్థములలో చాల భాగము వెలుపలినుండి రావలయునట. ఇటలీ రక్షించుకొనవలసిన ప్రదేశము చాల విస్తారముగనుండెనట. అందుచే ఇటలీకి బలము గల నౌకాదళ ముండవలయు ననిగ్రాండీగారు కోరిరి. ఇతర యూరపియను జాతులు నౌకల సంఖ్యలో తమను మించవని అభయ మేర్పడుచో, ఇటలీ తన నౌకలను తగ్గించుకొనునని వీరు చాటిరి న్యూజిలెండు గూడ తన వాణిజ్యమార్గములను కాపాడుకొనవలయునని చాటెను. ఇంగ్లండుతో సమానముగ అమెరికాకు నౌకాదళముండవలయు నని, అమెరికా ప్రతినిధియగు స్టిమ్సనుగారు పలికిరి. ఆస్ట్రేలియా ప్రతినిధియగు ఫెంటనుగారు ముచ్చటించుచు తమకు చాల పొడవగు సముద్రతీరము గలదనియు, తమకు రాకపోకలు చాలదూరమునుండి జరుగవలయుననియు విన్నవించిరి. ఫ్రెంచి ప్రతినిధియగు టార్డ్యూగారు ఫ్రాన్సుకు వలసరాజ్యములు చాల గలవనియు, ప్రపంచమందంతటను అవి వ్యాపించియున్నవనియు, ఒకదాని కొకటి చాల దూరమనియు, తమ ఆర్థికస్థితి కాలనీలతోను విదేశములతోను జరుగు వాణిజ్యముపై నాధారపడియుండు ననియు, అందుచే తమకు నౌకా బలము తగినంత యుండితీరవలయు ననియు, దూర ప్రదేశములకు తమ సైనికులను పంప వీలుండవలయు ననియు, మున్నగు విషయములను వివరించిరి. ఈరీతిని వివిధ దేశముల ప్రతినిధులు, తమతమ నౌకలను తగ్గింపకుండుటకు గల కారణములను వివరించిరి తమ దేశమును తమసామ్రాజ్యమును తమ వలస రాజ్యములను కాపాడుటకు వలయు నౌకాదళమంతయు నిలిచియుండవలెనని వీరు చెప్పినెడల, నౌకలు తగ్గుట కెటుల వీలగును? యుద్ధబహిష్కారమును మనస్ఫూర్తిగ విశ్వసించి, ప్రతి దేశమును కొంత త్యాగమునకు సంసిద్ధమై, ఇతర దేశములకు మార్గము జూపినయెడల, ఆయుధ నిగ్రహము జరుగుట కెన్నటికిని సాధ్యపడదు. ఇది కేవల రాజకీయ సమస్యగాదు. దీనియందు నైతిక ఆధ్యాత్మిక విషయము లిమిడియున్నవి వీనిని పరిష్కరించుటకు, నైతిక పరివర్తన మవసరము హృదయములు పూర్తిగ మార్పుజెందవలయును. ప్రపంచశాంతికై స్వలాభమును వీడుటకు వీరు సంసిద్ధులు గావలయును. పరస్పరభీతిని విసనాడి, పరస్పర విశ్వాసమును గనుబరుపవలయును. అందరకుమారుగ, ఎవరిలాభములు వారికి నిలిచియుండవలెనని పట్టుదల జూపుచో, నౌకాదళ సమావేశమువలన, అనుకూల ఫలముు గలుగజాలదు. సమావేశముల సంఖ్య పెరుగవచ్చును. తీర్మానముల సంఖ్య విస్తరింపవచ్చును, అట్టహాస మెంతయినను జరుగవచ్చును. కాని, యుద్ధ బహిష్కారదర్శము సఫలమై ప్రపంచశాంతి సురక్షితముగ నుండుట కివి విశేషముగ తోడ్పడజాలవు.

## హిందూమత ధర్మాదాయ చట్టము

హిందూమత ధర్మాదాయ చట్టమును సవరింప వలెనని, చాలకాలమునుండియు యోచన జరుగుచుండెను. రంగనాథ మొదలిగారు మంత్రిగ నున్నపుడు సవరణచట్టము ప్రవేశ పెట్టబడునని తలంపబడెను. కాని, వా రుపసంహరము, మంత్రిగా రీకార్యమును చేపట్టరయిరి. డి. బ మునుస్వామి నాయుడుగారు ప్రవేశపెట్టిన సవరణ చట్టము, సమగ్రమగు చట్టముగాదు. చట్టమునందలి లోపముల నన్నిటిని సవరించుట కిది పూనుకొనదయ్యెను. స్వల్పపుసవరణల మాత్ర మిది గావించెను రాబడితో నిమిత్తము లేకుండ, అన్ని దేవాలయములకును చట్టము వర్తింపవలయునని, సవరణ చట్టము గోరుచున్నది. కాని, దేవాలయము లన్నియు, చట్టపు బరువులను మోయగలవని దోపదు. ఇంతవరకు దేవాదాయ సంఘములకును, బోర్డువారికిని దేవాలయముల ద్వారా రావలసిన సొమ్మును వసూలు చేయుట కష్టముగ నుండెడిది. క్రొత్తచట్టము ప్రకారము, బాకీ సొమ్మును రివిన్యూ అధికారులు భూమి పన్నులను రాబట్టినటుల రాబట్టగలరు. ఇది ఎండోమెంటు బోర్డువారికి లాభకరముగ నున్నను, దేవాలయాధికారులకు సంకటముగ నుండక మానదు. రివిన్యూ జప్తుల బాధలు, దేవాలయములకు గూడ దాపరింపక మానవు ఇట్టి చట్టమును సెలెక్టుకమిటీ కంపి, సాధకబాధకములను విచారించుట యవసరమై యుండెను కాని, సెలెక్టుకమిటీ విచారణతో బనిలేకనే, చట్టము శాసనసభవారిచే నామోదింపబడెను. నమ్మెరీ పద్ధతుల ద్వారా సొమ్ము రాబట్టుట, భావ్యమని తోపదు. పరిష్కరింపవలసిన యంశములు చాల గలవు. దేవాలయముల రాబడితో ఇంత వ్యయకరమగు బోర్డును నిర్వహించుటవలన లాభములేదనియు, దీనిని రద్దు జేయవలయు ననియు, చాల కాలమునుండియు కోరబడుచుండెను ప్రధాన విషయములను పరిష్కరింపనిది చట్టమువలన, ఉపయోగముండదు. త్వరలో మరియొక సమగ్ర చట్టమును ప్రవేశపెట్ట నవసరము గలదు.

## టోలుపన్నుల రద్దు

రద్దుజేయదలచిన, టోలుపన్నుల నన్నిటిని రద్దు జేయవలయును. అంతియ గాని, బజారు బండ్లకు మాత్రము పన్నులను రద్దుజేసి, నెమ్మదిగ నడుచు బండ్లపన్నును నిలిపియుంచుట, పటిన్యాయమో తెలియకున్నది. నూతనముగ ప్రచురింపబడిన టోలు పన్నుల చట్ట మిట్టి ఏర్పాటును సూచించుచున్నది. మోటారుబండ్లపై మాత్రము ప్రావిన్షియల్ పన్ను విధింపబడుననియు, ఈపన్ను చెల్లించు మోటారు బండ్లు రాష్ట్రమునం దెక్కడనయినను తిరుగవచ్చుననియు, యీపన్నులో కొంతభాగము స్థానికసంఘములకొసగబడుననియు, చట్టము సూచించుచున్నది. టోలుగేట్లు, ఇతర రాష్ట్రములలో లేవు. చెన్న రాజధానిలో వీని నింకను నిలిపియుంచుట కెట్టి కారణము గనుపింపదు. వీనిమూలమున [illegible] ప్రజల బాధ లినుమడించుచున్న [illegible] ల ద్రవ్యముతో నిర్మింపబడిన రో[illegible]ను వీరు స్వేచ్ఛగ నుపయోగించుకొనుటకు వీలులేకున్నది. క్రొత్త చట్టమువలన ప్రస్తుతపరిస్థితులు మార్పుజెందజాలవు.

## గ్రామ పంచాయతులు

1928–29 సంవత్సర గ్రామ పంచాయతుల రిపోర్టు ప్రకారము, పంచాయతుల సంఖ్య 2698 నుండి 3843కి పెరిగెను. 566 ఎన్నికలు నివేదన సంవత్సరమున జరిగెను 3522 మంది పంచాయతిదార్లు ఎన్నుకొనబడిరి. వీరిలో 187 మంది ఆదిమాంధ్రులును, ఆదిద్రావిడులును గలరు. నాల్గు పంచాయతులలో నిర్బంధ విద్యా విధానము అమలులోకి దేబడెను. సంవత్సర ప్రారంభమున 745 పంచాయతి పాఠశాలలు గలవు. 408 పాఠశాల లీ సంవత్సరమున క్రొత్తగ స్థాపింపబడెను. సంవత్సరాంతమున 1190 పాఠశాల లుండెను. వీనిలో 199 కి స్వంతభవనములు గలవు. 41895 మంది విద్యార్థులు వీనియందు చదువుచుండిరి. వీరిలో 3598 బాలికలు గలరు. 1881 మంది ఆదిమాంధ్రులును, ఆది ద్రావిడులును గలరు. 25 పంచాయతులకు పాఠశాలలను నిర్వహించుట కధికార మొసగబడెను. 196 పంచాయతులు గ్రంథాలయములను పోషించుచుండెను. 109 పంచాయతులకు పారిశుధ్యపు సిబ్బందిగలదు. 166 పంచాయతులు తమ గ్రామములలో దీపములను నిర్వహించెను. 81 పంచాయతులు కుడిమరమ్మతు పనులను నిర్వహించెను. రోడ్ల విషయమునను, నీటి వసతి విషయమునను, పంచాయతులు జూపిన యభివృద్ధిని ప్రభుత్వమువారు గుర్తించుచున్నారు. పంచాయితులకు తగిన రాబడి మార్గములను సమకూర్చి, ఇప్పుడు వ్యాపించియున్న పలురకముల పంచాయతుల నొక్క పంచాయతి క్రింద చేర్చి, గ్రామ పరిపాలనమునంతను ఈపంచాయతులకు ఒప్పగించుచో గ్రామ స్వపరిపాలనము సులభ సాధ్యమగును.

## సెత్నాగారి సంతృప్తి

బొంబాయి మితవాదసంఘసభవారి యాజమాన్యమున జరిగిన సభ కధ్యక్షత వహించి, అధినివేశ స్వాతంత్ర్యమే తమకు గావలయునని, సెత్నాగారు సూచించిరి. దీనినెంతమాత్రము తగ్గింప వీలులేదని కోరిరి. ఈకోర్కెను సాధించుటకు తా మేమి చేయదలచిరో మాత్రము, సెత్నాగారు చెప్పరయిరి. కాంగ్రెసుసభవారివలె, తాము అసహాయోద్యమమునకు బూనమనిమాత్రము తెలపరచిరి. ఎంతకాలమయినను, వీరిట్టి తీర్మానములతో తృప్తి కెందెదరని తలంపవచ్చును.

# సంపూర్ణ మద్యపాననిషేధ ప్రచారము

## నర్సాపురంలో మహాసభ

పశ్చిమగోదావరిజిల్లా మద్యపాననిషేధ ప్రచారక సంఘమువారు యీ జిల్లా తాలూకా ముఖ్య పట్నములలోను పెద్ద గ్రామాదులలోను మహాసభలు జరుపుచు తీవ్రమైన నిషేధ ప్రచారమును కొనసాగించుచున్నారు కమిటీ మీటింగులు జరుగు ముఖ్యపట్నములలో ప్రత్యేకసభలు ఏర్పాటుచేసి మద్యపాన దురభ్యాసమును సంపూర్ణముగా నిషేధించవలయునని నేలకొలది ప్రజలను ఉద్బోధించుచున్నారు

యీ నెల 20-వ తేదిని పశ్చిమగోదావరిజిల్లా మద్యపాన నిషేధ సంఘమువారి సభయొకటి నర్సాపురం తాలూకాబోర్డు కచ్చేరిలో మ-రా-శ్రీ వరాలశెట్టి దేవేంద్రుడుగారి అధ్యక్షత క్రింద జరిగెను ముఖ్యమైన కొన్ని తీర్మానములును ప్రచారక విధానమును ప్రచారకులు చేయుచున్న పనియును గ్రామాదులలో ని కల్లు సారాయి దుకాణములు మూయింపమని అనేక గ్రామముల నుంచి ప్రజలు మద్యపానమును నిషేధించి ప్రమాణములచే సుకొని పంపిన అర్జీలును జమాఖర్చు లెక్కలును మరియితర ముఖ్యాంశములును చర్చించి తీర్మానింపబడెను

## రివరెండు బోయిడ్ దొరగారి వింతచర్య

అనేకమంది ప్రేక్షకులతో కమిటీమీటింగు జరుగుచుండగా అంతర్వేది తీర్థమునకు తీవ్రమైన మద్యపాననిషేధ ప్రచారము ఏర్పాటుచేయుటకు సభ్యులు సంప్రదించుకొనుచుండగా రివరెండు బోయిడుగారు మిస్ నారాయణదాసుగారిని అంతర్వేది ప్రచారమునకు ఆహ్వానము చేయవలెనని యుండెనని చెప్పిరి అంతట జిల్లాసంఘసభ్యులలో నొకరగు వెల్లంకి కృష్ణమూర్తి పంతులుగారు ఆమెను మేమెరుగమనియు ఆమె ఆంధ్రమున నుపన్యసింప గలుగునా యని అడుగగా మీకన్నను ఆమె బాగుగా నుపన్యసించునని హేళనగా పలికెరి అంతట కృష్ణమూర్తి పంతులుగారు మీరుగాని మీమిషనరీలుగాని లేక మీఎరికలో గల మరెవ్వరైనను వాతో యుపన్యసింప వలయుననియు మిస్ నారాయణదాసుగారిని మిమ్ముల నందరను సవాల్ చేయుచుంటిమని గంభీరముగా ప్రత్యుత్తరమిచ్చిరి అధ్యక్షులగు దేవేంద్రుడుగారు అంతర్వేదికి ప్రబోధము చేయుటకు మేము నచ్చెదమని పలుకగా మీరు స్నానముచేయుటకు వత్తురాయని హేళనచేసిరి పాదిరీ దొరలకు మన హిందూధర్మము లన్నను మన నాయకులనినను మన సాంప్రదాయములన్నను హేళన్యప్రదము లంగా నుండుట శోచనీయము జిల్లా సంఘాధ్యక్షులగు దేవేంద్రుడుగారు కడచిన నెలకు సంఘమువారు చేసిన ప్రచారక కార్యవేదికను సంఘ సభ్యులకు తెలుపుచున్నప్పుడు కాంగ్రెసు సంఘములవారును, జిల్లాలో కాంగ్రెసు నాయకులును ఈ ఉద్యమమునకు తోడ్పడుటకు అంగీకరించిరని తెలుపగా దొరగారు వారి సహకారము మనకుపనికి రాదనియు మీరు చేయుచున్న ఈ గొడవటును మదరాసు కేంద్ర సంఘమువారికి రిపోర్టుచేయుదుననియు బెదరించిరి కాంగ్రెసు నాయకులగు మ॥ రా॥ రా॥ శ్రీ డాక్టరు జోగయ్యశర్మ, మాగంటి బాపినీడుగార్లును యితర కాంగ్రెసు ప్రముఖులును ఈ జిల్లా సంఘములో సభ్యత్వము నంగీకరింపకున్నను ఈ ఉద్యమమున సంపూర్ణ హృదయముతో తోడ్పెదమనియు వారును తోడ్పడుచున్నారనియు వెల్లంకి కృష్ణమూర్తిగారు చెప్పుచు నేను నిరంతరము ఖద్దరు ధరించుచుందుననియు కాంగ్రెసు సభ్యుడననియు, అయినను జిల్లా మద్యపాన నిషేధక ప్రచారక సంఘములో సభ్యుడుగా నుండుటకు సమ్మతించి మీ అందరితోడను కలసి పనిచేయుచుంటినని చెప్పి కాంగ్రెసుపట్ల దొరగారు తీవ్రత తగ్గింపవలయునని చెప్పిరి

మిషనరీ దొరలు మన దేశయైక్యమును నిరసించుచు జనసామాన్యమునకు హానిచేయు మతప్రచారములన ప్రజలలో నెట్టి దేశాభిమానము అయిక మత్యత జాతీయ ప్రబోధము కలుగుటకు అవకాశముండునో అందరు తెలిసికొందురు గాక

## మహాసభ

నర్సాపురములోని గడ్డిబజారు మైదానమున ఆ సాయంత్రము 5 గం॥ కు బహిరంగసభ ఒకటి, నిమ్నజాత్యోద్ధారకులు దేశసేవకులును అగు మ॥ రా॥ శ్రీ గూడూరు రామచంద్రరావు పంతులుగారి అధ్యక్షతక్రింద జరిగెను మ॥ రా॥ శ్రీ చెన్నాప్రగడ భానుమూర్తిపంతులు, వరాలశెట్టి దేవేంద్రుడు, వెల్లంకి కృష్ణమూర్తిపంతులు, రివరెండు జె. యస్. బోయిడ్, బాకర్ల సత్యబ్రహ్మానందం పంతులుగార్లును మరియు యితర పుర ప్రముఖులును దాదాపు 800 మంది ప్రజలును సభకు హాజరైరి జిల్లాసంఘ ప్రచారకులు 4, 5 దినములనుంచి తాలూకా గ్రామాదులలో తీవ్రమైన ప్రచారము చేసియుండిరి

పిలాగు శాస్త్రత్వ లను సామాంధ్ర నాయకులను అగు మ॥ రా॥ శ్రీ॥ రాఘము గంగయ్య, నీలం వెంకయ్య గార్లు జీవహింస, మద్యపానములను గురించి చక్కని కీర్తనలతోను నీతి దాయకములగు పద్యములతోను ఉపన్యసించి సభలో ఒక గొప్ప మార్పును కలుగజేసిరి పిమ్మట మ॥ రా॥ శ్రీ॥ వెల్లంకి కృష్ణమూర్తిపంతులుగారు, వరాలశెట్టి దేవేంద్రుడుగారు, చెన్నాప్రగడ భానుమూర్తి పంతులుగారు బీదల కష్టసుఖములను గోళ దరిద్రలక్ష, నిషాపస్తువులవలన కలుగు అనర్థములను, కులకట్టుబాటులను గురించి ఉపన్యసించి మనము కులకట్టడలను ఏర్పాటు చేసుకొని సంఘములో నీతిని అభివృద్ధిని గురించి అనేకసంగతులు జెప్పిరి పిమ్మట అధ్యక్షులు రామచంద్రరావుపంతులుగారు నాకు తెలిసినంతవరకు పశ్చిమగోదావరి జిల్లా మద్యపాన ప్రచారక సంఘము అన్ని జిల్లాలకన్నను అద్వితీయముగా పనిచేయుచున్నదనియు జిల్లాలో అనేక చోట్ల మంచి ప్రబోధము జరుగుచున్నదనియు, ఈ నిషేధము సంపూర్ణముగా కొనసాగింపవలె శక్తి మనలో నుండవలెననియు ఎనము ఎప్పుడు మద్యపానమును బహిష్కరించెదమో ఆనాడే దేశమునకు విముక్తి కలుగుననియు ఇట్టిపని కులకట్టుల ద్వారా నిర్విఘ్నముగా కొనసాగింపగలుగుదుమని చెప్పుచూ, ఈ జిల్లా సంఘములో దేశాభివృద్ధికై చిరకాలము మంచి పాటుపడుచున్న వెల్లంకి కృష్ణమూర్తి, వరాలశెట్టి దేవేంద్రుడుగార్ల వంటి సభ్యులు యుండుటవల్లనే మంచిసేవ కొనసాగించుటకు వీలుకలుగుచున్నదని చెప్పిరి పిమ్మట సంఘ కార్యదర్శియగు సత్యవేటి నారాయణరావు చౌదరిగారు అందరకును వందనము లర్పించి సభను ముగించిరి

(ఒక పౌరుడు)

---



## 3-వ అఖిలభారత దేవాంగ మహాజనసభ

ఈసభ గోదావరిజిల్లా పెద్దాపురమునందు 1930 సం॥ ఏప్రిల్ నెలలో జరపుటకు నిశ్చయించి ఆకార్యమును జయప్రదముగా నిర్వహించుటకై కులసోదరుల సాహాయ్య ప్రోత్సాహములను బడయుగోరి కులాభిమానులు శ్రీయుత ముప్పన సోమరాజుగారు, డాక్టరు సజ్జా సూర్యనారాయణరావుగార్లు ప్రచారము చేయుచున్నారు వారి ప్రయత్నమునకు ఫలముగా ఉప్పాడగ్రామములో ఈక్రింది కులసోదరులు విరాళములను దయచేయుటకు వాగానముచేసి ప్రోత్సహించి యున్నారు నేదనేతగాండ్రుకూడ వెల్ల మగ్గమునకు రు 0-8-0 లున్ను పట్టుమగ్గమునకు రు 1-0-0 న్ని చందా లిచ్చుటకు పూనుకొనియున్నారు ఇట్లే కులసోదరులందరును ప్రతిగ్రామమునందును శక్తివంచనలేకుండ సహాయము చేయుటయేకాక సభకు విచ్చేసి స్వసగ్రమును నిర్వహించి ప్రచారకులగు నాయకుల సదుద్దేశమును సార్థకముగా చేయవలయునని ప్రార్థించుచున్నాము

క్రమమైనరశీదులు లేనిదే యితరుల కెవ్వరికిని ఎట్టి సహాయమును చేయవలదని హెచ్చరించుచున్నాము

వాగ్దానము చేసినవారి నామములు

ఉప్పాడ

| | | |
|---|---|---|
| మాపూరి మారయ్యగారు | రు | 100 |
| ముప్పన సోమరాజు, కర్రా మల్లికార్జునుడుగారు | | 100 |
| పిల్లి సుబ్బారాయుడుగారు | | 25 |
| అల్లిక సన్యాసయ్య, రామలింగంగార్లు | | 80 |
| తుప్పల రామలింగంగారు | | 40 |
| గుత్తి బోగిరాజుగారు | | 20 |
| పసాల నాగయ్యగారు | | 10 |
| ఆకాశం గోకిసుగారు | | 10 |

డాక్టరు సజ్జా సూర్యనారాయణరావు

కార్యదర్శి

## కాకినాడ

(స్వకీయ విలేఖరి)

### నాయకుల ప్రబోధము

కాకినాడ, జనవరి 23 — నిన్న సాయంకాలము 5-30 గంటలకు పురబుంగారు మైదానమున పెద్ద బహిరంగసభ జరిగినది. అత్యుత్సాహము ప్రబలియుండెను. బందరు ఆంధ్ర జాతీయ కళాశాల కార్యదర్శియును, ఆహ్వానసంఘ సభ్యులును ప్రారంభమున న్యాయవాది ... శ్రీ యల్లమిల్లి మంగయ్యగారిని సభాధ్యక్షులుగా నుండవలసినదని కోరుచు శ్రీ ... రాయుడుగారు కోరిరి.

తమ యుపన్యాసమందు శ్రీ మంగయ్యగారు కాంగ్రెసు తీర్మానములలో ప్రధానమయిన సంపూర్ణ స్వాతంత్ర్యము, శాసనసభల బహిష్కారము దీనినిగురించి ముఖ్యముగా వివరించిరి. కాంగ్రెసు ఎంతమాత్రము తొందరపడి ఏతీర్మానము చేయలేదు, చేయదు. ... అందుచేత ప్రజలందరును కాంగ్రెసు ఆజ్ఞను తప్పక శిరసావహించి గట్టిప్రచారము చేయవలసినదని హెచ్చరించిరి.

రాజమండ్రి యువజనసమితి కార్యదర్శి శ్రీ పందిరిపల్లి ... గారు ప్రాముఖ్యమున ఉపన్యసించుచు యువకుల ధర్మము ప్రకటించిరి.

ఆంధ్ర కాంగ్రెసు సంఘసభ్యులు శ్రీ కొన్నేటి విశ్వనాథం గారు (చీకాకుపట్నం) ముఖ్యమైన తీర్మానములగురించి మాట్లాడుచు ... తీర్మానములో అభినందించుటను సమర్థించిరి. స్వరాజ్యము వచ్చినప్పుడు బ్రిటిషు ప్రభుత్వము చేసిన ఋణములు నిరాకరించుటను గురించి వివరించిరి ... ఇప్పటికి సుమారు 1100 కోట్ల రూపాయలు ఉండునట్లు తెలియబరచిరి.

ఆంధ్ర కాంగ్రెసు సంఘసభ్యులు శ్రీ మొసలగంటి తిరుమలరావుగారు (కాకినాడ) లాహోరు కాంగ్రెసువిశేషములు తెలియబరచిరి.

శ్రీ చెరుకువాడ నరసింహముగారు (బందరు) సుమారొక గంటకాలము హెచ్చరిక ఉపన్యాసమును గావించుచు, 26వ తేదీని ప్రతిగ్రామమునను సంపూర్ణ స్వాతంత్ర్యమహోత్సవము జరిపింపవలెననియు, ఆ తేదీమొదలే 15, 20 రోజులలో కాంగ్రెసులో సభ్యులుగా చేరుటయు, ... ఖద్దరు కట్టనివారు కట్టుటయు, విదేశ వస్త్రబహిష్కారము జరిపించుటయు యీ మాదిరిగా దీక్షాపరులై స్వాతంత్ర్యసమరమునకు అతిశాంతియుతముగా సంసిద్ధముగా నుండవలసిన దనియు తెలియజేసిరి.

శ్రీ ... (బెజవాడ) యువకులను వాలంటియర్లుగా చేరవలసిన దని హెచ్చరించిరి. రాత్రి 8-30 గంటలకు సభ ముగిసెను.

సర్ త్యాగరాయ గ్రంథాలయ వార్షికమహోత్సవ
సందర్భమున
శ్రీ శ్రీ శ్రీ పింజల సుబ్రహ్మణ్యం శ్రేష్ఠిగారికి
అర్పించిన

## పద్యమంజరి

[ శ్రీ సాంబశివరావు విరచితము-సారస్వతసమితి]

సీ॥ బ్రాహ్మణేతర పక్ష తారా శశిధర!
అనివార్య కుటిల దౌష్ట్యాద్రి భిదుర!
కోమల ఒరవోవ కల్పసమ విశ్వాస!
ఆంధ్రజన సమ్మోదయాస్థవాస!
అతులిత పరిశోభమాన కాంతీ!
లలితాంధ్ర నాట్యకళా వివేక!
దీనజనాభ్యర్చిత విరతాభి నిశిత!
సరస సమ్మోహ భాషా ప్రకాశ!
సూరిగణ్య! సుబ్రహ్మణ్య శ్రేష్ఠిగుణ శ్రేష్ఠ!
విమలకీర్తి! గుణావర్తి విహితమూర్తి!
వ్యాకరము నీకు విజ్ఞాన ధర్మ్యమతి!
వ్యాకరము పదముల విధవార్థరిత!

సం॥ అగడుగ బ్రతుక్కు నిపి యోగు యశోగగనాగ్ర కద
బరఫున పర్మి వ్యాకరముమ బోలం జేయుగ నిల్చి ప్రాం
తర వసు కౌరకులు వృసురిత ంక దయామతి వావరించు
చుగ్రౌ వారిందుముఖుండు దర్పితి కార్తాన గర్జను నే వ్విదియు
సుం॥ దరకృంజాలము జగసాన్విదికుం గ్రహోరు
సీ॥ యువళావలి వికాస వినామితా ము
పత్రికాలంకృత ప్రతిభాన
మతిపూరిచారిత్రతతి ప్రస్తకేట
నీతికుసుమ గోపెతవాటి
నాగుపాలక మతి కౌనఁమూధాన
సకల విజ్ఞాన విద్యానిధాన
మతివ త్యాగరాజ త్యాగర ధామక
వ ఫల ఇ నజన గొప్ప కయ
మైన యాగ్రహ విలయం బగు! యనంగ
యుమ్మడి కూరకము కరణ గ్రంథ
సాంత కవిత రాజ్య శేకరుమున
ధన్యమై దీప్తిం గాంచెడు త్యాగమూర్తి!
సం॥ సరసానందోవిధా! నవిదాగమానా! వణిక్రమాన బం
గారుతరకీర్తి యమానా! గతికర గళ్ళవితాన మిమ్ము సం

బురముగ గాంచు సజ్జనుల ధార్మిక్యప్రస్థము పొందకుండునే
కరమగ ధర్మము గ్రమముల గార్డికస్వాదవీతి నింతయుగ.
గీ॥ ఆయురారోగ్యభాగ్యము లలర జేసి
త్యాగశీలము నిరతంబు దనరజేసి
బ్రహ్మమూర్తి సుబ్రహ్మణ్య శ్రేష్ఠిగారి
సత్యసగుణాలకు డగు శేషు డిది!!

చెన్న, } ఇట్లు విధేయులు
19-1-30 } సర్ త్యాగరాయ గ్రంథాలయసభ్యులు









## ఆంధ్రదేశ రైలు ప్రయాణీకుల సంఘము

బెజవాడ బహిరంగసభ తీర్మానములకు జవాబులు

1 బెజవాడ పట్టణములో ఇదివరలోనే ఒక బుకింగు ఆఫీసు యున్నది కావున ఆ పట్టణములోనే మరొకటి కావలసిన యెడల తెరవబడ వీలుండదు.

2 బెజవాడ మొదలగు స్టేషనులలో ఫలహారశాలలు మొదలగునవి అన్నియు చక్కగానే యున్నవి. మరియు ప్రత్యేకముగా నియమింపబడిన ఇన్స్పెక్టరులు, అధికారులచే నిరంతరము తనిఖీ చేయబడుచున్నవి. వాని విషయమై శ్రద్ధ తీసికొనుచున్నాము.

3 బెజవాడలో ప్రత్యేకముగా ఇంటరు క్లాసు ప్రయాణీకులకు ఒక విశ్రాంతిశాల తెరుచుట చాలావసరము. ఇంటరు ప్రయాణీకులు వేరు మరియు ఇట్టి సౌకర్యముకొరకై తిరిగి స్టేషనుగదులు ఏర్పాటు చేయుటకు ఎప్పుడైనా వీలున్నదా అని ఆలోచింతుము.

4 బెజవాడలో నియమింపబడిన కాలములలో టిక్కట్లు అమ్ముటకు తగిన ఉత్తరువులు ఇవ్వబడెను.

5 ప్రత్యేకముగా స్త్రీలకు టిక్కట్లు అమ్ముటకు బెజవాడలో ఒక స్త్రీ టిక్కెట్లు అమ్మునామెను నియమించుట, అనుభవమువలన కలిగిన కష్టము యున్నందున, అసాధ్యమైన పని అయియున్నది.

6 ఆక్షేపణకలిగిన పుస్తకములు అమ్మువారిని ప్లాటుఫారము మీదకు రానివ్వబడదు. పుస్తకములు, మందులు మొదలైనవి అమ్మువారిని ప్రయాణీకుల పెట్టెలలోకి రానివ్వకుండా ఇదివరలోనే తగిన ఉత్తర్వులు జారీచేయబడినవి.

7 బెజవాడనుండి ముఖ్యస్టేషనులకు బయలుదేరు పెట్టెలు ఆ స్టేషనుకు వచ్చే తెలుపబోర్డులు తగిలించుచున్నవి. బెజవాడ స్టేషనుకు కావలసినవి ఉపయోగించబడును.

(8) ఏ ప్లాటుఫారమునుండి ఏ రైలు బయలుదేరునో తెలుపు బోర్డులు బెజవాడ స్టేషనులో నుంచుటకు అవి ప్రస్తుతములో నున్నవి. ధనము అనుమతిచ్చినప్పుడు సరఫరా చేయబడును.

(9) బండ్లు, పాతవైన్నూ పాడుచేయబడినవి జాగ్రత్తగానే చూడబడుచున్నవి. ప్రత్యేకముగ ఏవైన లోపములు కలిగిన బండ్ల తెలిపినవెంటనే చర్య తీసుకొనబడును.

(10) బండ్లలో అనేకప్రయాణీకుల బాధ నివారణచేయుటకు రైల్వే కంపెనీ ప్రయత్నము చేయుచున్నది. అవసరమైనప్పుడు మరికొన్ని బండ్లు తగిలించబడుచున్నవి. ఇదివరలోనే నిండియున్న బండిలో ప్రవేశింప ప్రయాణీకుల అటంకపరచుటకుగాను రైలు ఉద్యోగియొక్క ఆలోచింపతగినంత బాధ్యత కలదు, ప్రయాణము చేయువారి సహకారము వేర్పాటుచేయవలెనని ప్రత్యేకించి కోరబడుచున్నది. ఇదివరలోనే నిండియున్న బండిలో ప్రవేశించుట రైల్వే ఆక్టు 109 సెక్షను ప్రకారము తప్పు అయియున్నది. కాని ప్రయాణీకుల సహాయము లేనిచో వారి కోరికను అమలు చేయుచున్నారని ప్రయాణీకులు తమంతట తాము ఫిర్యాదు చేయనిదే రైల్వే ఉద్యోగి ఏదియు అమలులోకి తెచ్చుట సులభమైన పనికాదు.

పైవానిలో మద్రాసు మీనంబాక్కం వారివద్ద నుండి ఏజంటుగారు అందు ట్రాఫిక్ మేనేజరుగారు ఇచ్చిరి. రైలు కంపెనీవారలు ప్రయాణీకులకు ఎట్టి సౌకర్యములు చేయుచున్నారలో చూడదు. 10 వ జవాబు ప్రయాణీకులకు కలిగించు సౌకర్యమును గూర్చి చెప్పవలసిన పనిలేదు. బండ్లకు ప్రయాణీకులు సరిపోనిచో ఎందుకని టిక్కట్టు అమ్మకము ఆపరాదు? తరువాత మరొక బండిని ఎందుకని ఏర్పాటుచేయరాదో తెలియకయున్నది. బొంబాయిలో ఎక్కువమంది ఎక్కినచో పోలీసువారిద్వారా కేసులు పెట్టించి 50,80 రూపాయలు జుల్మానా వేయుచున్నారని ఎప్పుడైనా వారికి తెలియదా? రైల్వేవారికి ఏదీ తెలుపక కండక్టరుచేసినతప్పు స్టేషను కర్మ ఎక్సైజు, గార్డు చేయలేరా? లేకపోతే వేరుగా కట్టినప్పుడు టిక్కట్టు ఎందుకని ఆపరాదో తెలియకయున్నది. ప్రయాణీకులారా! నియమితమైనచోట్ల సంఖ్యకు మించి ప్రయాణీకులు ఎక్కిన కేసులుగా అవి తగు సౌకర్యములు చేయించుకొనుటకు ప్రయాణీకులకు తగిన సౌకర్యములు చేయుచుండవలసిన బాధ్యత కలదు.

సూర్యదేవర సంజీవరాయణం,
కార్యదర్శి

శ్రీ బ్రాహ్మణేతరోద్యమ మహత్ కార్యనిర్వహణా
దీక్షాదక్షులును సముదర్శి పత్రికాధిపతులును
విద్యార్థిబృంద మానసోల్లాసులును నగు
మ॥ రా॥ రా॥ శ్రీ పింజల సుబ్రహ్మణ్యం శ్రేష్ఠిగారి
దివ్యసముఖమునకు

---

ఆర్యవర్యా!

దేశ నాయక కార్యకర్తృలగు మీకు స్వాగతము. ఆంధ్ర వ్యక్తిత్వ వికాసమును పెంపొందింపకేఁ, ఆంధ్రసోదరులకు సమ భావమును ప్రబోధించు మిమ్ముల "సర్ త్యాగరాయ గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవ సందర్భమున ఆహ్వానించి స్వాగత మర్పించు భాగ్యము చేకూరినందులకు సంతసించుచున్నాము. ఈ గ్రామమున నెలకొలిపిన యీ నేటి వార్షికోత్సవ సభాపీఠం దధ్యక్షుల నధ్యక్షులుగ మధివసింప దా మిత్రకోటికి మీ గ్రంథాలయము యొక్క భావిభాగ్యోన్నతికి తోడ్పడగల రని భావించుచున్నాము. పూజ్యులగు మీరు నేటి ఉత్సవమునకు దయచేసి తమ గంభీర శాంతస్వరూప సందర్శనమును జేయించినందులకు ఎంతయు మేము కృతజ్ఞులము.

త్యాగమూర్తీ! ఎన్నిరో పవిత్ర గౌరవములవంది ఆంధ్రనటులయొక్కయు, పండిత పింగళ యొక్కయు, శాస్త్రి యూవజనులయొక్కయు ప్రశంసాపాత్రులయి పౌరుషిక రాజకీయ రంగములం దనారత విహార మొనర్చు మిమ్ములను మీ వితరణశీలమును దుర్గ మింపగల్గుదు మని తలంచుట సాహసమని యెంచుచున్నారము.

న్యాయశీలా! తమకుగల ఆత్మవిశ్వాసమును స్వయంకృషి యందు గల గాఢాభినివేశమును స్తోత్రపాత్రములు. దీనిని సమ పాలిత్యము, నిమ్నజాత్యభ్యుదయా వ్యాసక్తియు, సముదర్శినీ పత్రికా నిర్వహణ పవిత్రాచరణము అచంచల ధైర్యము చేనోళ్ళ జాటుచున్నవి. ఈతరుణమున నిరుత్సాహులకు దారిచూపక స్వ శౌర్యమును వర్ధింప జేసి సకలజాతులకు సముచితమైన హక్కుల గల్పింప పత్రికా పూర్వకముగా స్వధర్మముల నుపదేశించుచు, నిమ్నజాతుల శోచనీయస్థితులందు విజ్ఞానవిసర్గ ధారాళోత్సాహతరంగంబుల దురంగళింపజేయు భవదీయ కార్యదీక్ష తమ సంకల్పములకు వన్నెదెచ్చుచున్నది.

గుణగాధాభిమానా! భవదీయ న్యాయశీలాది గుణగణ ములను నిర్మలప్రవర్తనము పెల్లుబికియుండ మిమ్ము నేత్రపర్వముగా గాంచు నీ శుభసమయమున శాంత్రీకవితావతంసులు అడపల్లి సాంబ సిద్ధన్న గారి "మా మెట్టవయిన ప్రసూన" యను పరప కాంగసంఘటనార్థములోనలు పలుకులు వ్యాసముమున దట్టుచున్నవి. తమరాక చే మా గ్రంథాలయం కెంపయి భర్మకు రెట్టింపు నింపు జాగ్రత్తపడుడు వినయ మొనర్చి జనుల హృదయము వికసింపజేయుచాలునట్లు తమ యమూల్య భాషణ చేత మాకు నూతనోత్తేజము చేకూర్చుదు రని మేము నిరీక్షించుచున్నారము.

మహాశయా! మాతృభాషామతల్లికి వివిధరీతుల సేవ యొనర్చి దేశహితైక తత్పరులగు తాము గమ్యస్థానము చేర చిరాయురారోగ్యముల నీశ్వరుడు ప్రసాదించుగాతయని ప్రార్థించు,

ఇట్లు భవద్విధేయులు,

పెదన
17—1—30
భట్టు కుమారస్వామి (అధ్యక్షులు)
సర్ త్యాగరాయ గ్రంథాలయసభ్యులు

## నోటీసు

బెజవాడ గాంధీనగరములో నివేశనస్థలములు

పయ్యావుల ఎస్టేటువారికి చెందిన గాంధీనగరమువద్ద దున్న నివేశనస్థలము సుమారు 8-0 లు సుమారు 50 గజములు చొప్పున తగిన లాట్లుగా ది 20-1-30 తేదీనుండి ప్రతి దినం ప్రాతఃకాలం 7 ఘంటలనుండి 11 ఘంటలవరకు, సాయంత్రము 4 గంటలనుండి 6 ఘంటలవరకు బహిరంగవేలములో వేలం వేయబడును

మిక్కిలి వివరములు తెలిసికొనగోరువారు, [illegible] కృష్ణమూర్తిగారు, [illegible] బెజవాడ వద్ద తెలిసికొనవచ్చును

పయ్యావుల ఎస్టేటు, [illegible] } అంగర లక్ష్మీపతిగారు, జెనరల్ అసిస్టెంటు





## ఒంగోలు

(స్వకీయవిలేఖరి)

### పురపాలకసంఘము-ఉపాధ్యక్షపదవి

మా పట్టణ పురపాలక సంఘము [illegible] ప్రారంభమైనది మొదలుకొని, ఉపాధ్యక్షుని నేకపోవుట చాలా లోపముగా నున్నది. ఇంతియేగాక ప్రస్తుత సంఘాధ్యక్షులు స్వకీయ [illegible] వ్యాపార కార్యనిర్వహణ భారముచే ఎక్కువ తీరుబడిలేని వారగుట పై లోపమును ఇనుమడింపజేయుచున్నది. ఈ లోపమును ఎన్నో మాసములనుండి [illegible] ప్రజాభిప్రాయమును గమనించి ఈ నెల [illegible] తేదీన మా పురపాలక సంఘ సభ్యులను [illegible] గోపాల శాస్త్రి [illegible] మస్తాన్ [illegible] శ్రీ [illegible] భూపాలం, [illegible] రాఘవరావుగార్లు మదరాసు మునిసిపాలిటీస్ ఆక్టుయొక్క 12 వ సెక్షన్ 1 వ క్లాజు ప్రకారము ఉపాధ్యక్షుని ఎన్నుకొనుటకై ఒక [illegible] 17-1-30 న జరుపవలయునని కోరుచు ఒక రిక్విజిషన్ పంపియుండిరి. చెర్మన్ గారు [illegible] ప్రయత్నించి [illegible] [illegible] వారలు [illegible] మంది [illegible] నుండి, ప్రస్తుతము ఉపాధ్యక్షపదవి [illegible] అవసరములేనియు, [illegible] ఈ విషయము [illegible] 20 1 30 తేదీన [illegible] 8 గంటలకు, [illegible] [illegible] పాఠశాల [illegible] సభ [illegible] చేసిరి. చెర్మన్ గారు [illegible] ఉపాధ్యక్ష పదవి అనావశ్యకమనియు, [illegible] [illegible] చేయుమనియు [illegible] సభ ప్రారంభము కాగానే, [illegible] [illegible] శాస్త్రి గారు ఈ మునిసిపాలిటీయొక్క పరిపాలనా సౌఖ్యమునకొరకున్ను, ప్రజాహిత నిర్వహణకొరకున్ను ఉపాధ్యక్షుని ఎన్నుకొనుట అవశ్యకమను తీర్మానమును ఉపపాదించుచు పురపాలక సంఘ స్థితిగతులను విపులముగా విమర్శించి, ఉపాధ్యక్షపదవి అత్యావశ్యకమని నుడివిరి. పై తీర్మానమును [illegible] రాఘవరావుగారు బలపరచిరి. పిమ్మట [illegible] పంచుర్దీన్ సాహెబుగారున్ను, [illegible] గారును తీర్మానము [illegible] గారు తీర్మానమును బలపరచుచూ, ఉపాధ్యక్షుని పదవి చాలా అవసరమనియు, పార్టీవైమనస్యములు లేక ప్రజాహితముకొరకు ప్రవర్తించుటకై తీర్మానమునకు వోటుచేయవలెనని సభ్యులను ప్రార్థించిరి. పిదప చెర్మనుగారు తీర్మానమును ఓటుకు పెట్టి ఏడుగురు (7) సభ్యులు తీర్మానమునకు అనుకూలముగానున్ను, [illegible] ప్రతికూలముగానున్ను ఓటు చేయుటచే, తీర్మానము ఓడిపోయినదని ప్రకటించిరి. అంతటితో చెర్మన్ గారు మిగతకార్యక్రమము మంతయు తర్వాతి సమావేశమునకు నిర్ణయించి సభను ముగించిరి

### ప్రాతవిద్యార్థిసంఘము

[illegible] మా పురమందలి ఎ. బి. యం. హైస్కూల్ ప్రాతవిద్యార్థి సంఘమువారి వార్షికోత్సవసభ జరుగును. అప్పుడే [illegible] మహోత్సవముకూడ చేయుటకు [illegible] గారు పనుల ప్రారంభించినారు. [illegible] ఈ సందర్భములో చాలమంది ప్రముఖులు ఇతర స్థలములనుండి వచ్చెదరు. పై ఉత్సవములలోను, సభా సమావేశములలోను [illegible] ప్రజలు నిరీక్షించుచున్నారు

### బ్యాడ్మింటన్ పందెములు

[illegible] ఫైనలు ముగిసిన వెనుక ప్రకాశం [illegible] [illegible] వెంకటసుబ్బారాయమూర్తి పంతులు [illegible] [illegible] హైస్కూలు ఆవరణములో మా పట్టణమునందలి [illegible] బ్యాడ్మింటన్ మ్యాచు పందెములను [illegible] పోటీలు ఏర్పాటుచేసి అత్యుత్సాహముతో కొనసాగించనున్నారు

## నేషనల్ యిండియన్ లైఫుయిన్షూ రెన్సుకంపెని లిమిటెడ్.

సామాన్య రేట్లతో స్థిరమైనట్టియు
అభివృద్ధిచెందునట్టి కంపెనీ
మా నేజిమెంటు క్లుప్తముగను
తెలివిగను చేయుబడును బలమైన డైక్టర్లు

నేషనలు యిండియను పాలసీదారులు కుల్భమైనది ఆకం ... మీరు ఆరోగ్యఖర్చులన్నిటిని యిచ్చున మీరు ప్రీమియములు మాత్రం కట్టుచుండవలెను పాలసీ తీర్మానమగా గానే మీకు గాని, ... మీ సంతతి వారికి గాని ఇన్సూరెన్సు మొత్తమును యిచ్చివేయుదు కష్టమైన నిర్బంధములు లేవు ... యియ్యబడును

... చేయదలిచినవారున్నూ ఏజంట్లుగాయుండ ... పెద్దమనుష్యులున్నూ అప్లికేషన్లు ఈ క్రిందివారికి వ్రాయుకోనుడు

టి. వి. రాఘవయ్య యున్క్వాయర్,
హెడ్డాఫీసు కలకత్తా — చీఫ్ ఏజంట్సు,
92-2 — నార్తరన్ సర్కార్సు, బెజవాడ

---

## త్వరపడుడు! త్వరపడుడు!!

ఇకను మోసపు పుస్తకములను కొని మోసపోకుడు

# సతీపతికుతూహల రహస్యములు.

ఇట్టి గ్రంథ మిదివరకాంధ్రభాషలో వెలువడియుండ లేదు ఇందు గృహస్థాశ్రమధర్మము పతిపతుల ... తో ... విధులు, ప్రేమతత్త్వము, స్త్రీజాతులు, పురుష జాతులు, వాని ప్రవర్తనలు, జాతుల పొంతనములు, ... అభిప్రాయము, ... రహస్యములు, వాని ..., ఎట్టి పతిపతులకెట్టి సంతానము గలుగుననువిష యము, గర్భనివారణములు, గర్భస్త్రీ లనుసరింపవలసిన విధు లు, గర్భవతుల ఆరోగ్యావశ్యకత, ... ప్రదరములకు గల కారణములు, వానిని ... సదుపా యములు, వారికుండవలసిన ... మున్నగు 280 విష యములతోను, ... గల ... 25 ... 10 ... చిత్రపటములతోను ... ప్రతిగృహస్థుడును తప్పక చదివియే తీరవలెను ... 28

పుస్తకము 1-8 రు 2-0-0, తపాలఖర్చు 7 అణాలు
... తపాలఖర్చు లేదు

మా చిరునామా — ఆర్యన్ బుక్ డిపో.

19 ... మొదలివీధి, ... మద్రాసు

---

## దిగ్రేట్ ఈస్టరన్ లైఫ్ అన్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(ప్రైయిట్ సెటిల్ మెంట్సులో ఇకార్పొరేటు చేయబడినది) (ఇంగ్లాండులో రిజిస్టరు చేయబడినది)

ఇది ఆదర్శప్రాయమగు పోలసీ- పోలసీని రద్దు చేయకూడదు శాశ్వతముగా పనికి రాకుండ చేయ కూడదు అను నిబంధనలు సహజముగనే యున్నది

ధారాళమైన షరతులపై పనిచేయు ఏజంట్లు కావలెను
ఆర్ వేంకటాచారి, ఛీఫ్ ఏజంటు,
... హౌస్, ..., మద్రాసు

దుర్గాసింగదాచార్య,
... పేట, ప్రొద్దుటూరు

సుందరరాజన్ అయ్యంగార్,
ఏజంటు, తెలుగుజిల్లాలకు ... మొదలివీధి,
తిరువల్లిక్కేణి, మద్రాసు

ముఖ్యగమనింపు — శ్రీ యు ... సౌందర్యరా యయ్యంగారు ఆంధ్రజిల్లాలో సంచార మొనర్చుచున్నారు వారికి ప్రత్యుత్తరము ఈ పై విలాసమునకు వ్రాయవలెను C/o జిల్లా మునిసిఫ్ కాకినాడ్

---





# క్రుషన్ సాల్టులు

ఐరోపాఖండములో ప్రతి సంవత్సరమును వేలకొలది వ్యాధిగ్రస్తులు పోయి భూమినుండి ఉద్భ వించు జలమును త్రాగు ప్రదేశములు కొన్ని కలవు ఈ జలమునందు కొన్ని అమూల్యములైన ఖనిజ ములుండి రోగులకారోగ్యము నొసంగును అధికభాగ్యవంతులు, యువరాజులు, వర్తకులు మున్నగు వారు మాత్రమే సుప్రసిద్ధములైన యీ జలము లున్నస్థలములకు పోగల్గుదురు

క్రుషన్ సాల్టులందు గూడ యీ చెలమ లందలి జలమునందువలెనే లోహసంబంధమైన ఉప్పులు కలిసియున్నవి ప్రతిరోజును ఉదయమున క్రుషన్ సాల్టులను కొంచెము వేడినీరు చేర్చి త్రాగుచుండినచో ఐరోపాలో నట్టిజల ములున్న స్థలములకు వేలకొలదిరూప్యములు ఖర్చుచేసి వెళ్లినపుడు కలుగునంత లాభ మును పొందగలరు

క్రుషన్ సాల్టులందారు విధములైన ఉప్పులు కలియును అవి ఉదరమునకు, కాలేయమునకు, కిడ్నీలకు, ప్రేగులకు, నరములకు మేలు కల్గించును మలబద్ధమునకు, అశక్తతకు, తలనొప్పికి, అజీర్ణికి, కీళ్లనొప్పులకు, తిమురువాయువులకు, తుంటిలోని నొప్పులకుగూడ వానిని సేవింపవచ్చును

మీరు వ్యాధి గలిగియున్నట్లు తోచినచో వేడినీటిలో క్రుషనును కొంచెముగా కలిపి త్రాగుడు, కొలదిదినములలో మీరు సుఖమును, ఆరోగ్యమును పొందగలరు




ఎక్కువ తీ చేయునపుడు చేతితో తాకబడదు.

**KRUSCHEN SALTS**

ఇ. గ్రిఫిత్సు హ్యూగ్సు లిమిటెడ్,
స్థాపితము 1756
మాంచెస్టర్, ఇంగ్లాండు

---

ఇనాం! ఇనాం!! ఇనాం!!!

## పసిపిల్లలకు ఇన్ఫెన్టోన్

శాంపిల్ ఇనాం అందు దీని సంబంధించిన పుస్తకము ఇనాం

1 ఇన్ఫెన్టోను ఆవుపాలు, బర్లిపాలు, మేకపాలు, కన్ డెన్స్డు పాలు మొదలగు వాటితో కలిపిన తల్లిపాల కేసగును

2 పసిపిల్లలకు గలుగునట్టి ముక్కుకము, ఆకలి, వాయువు, ... మొదలగు వ్యాధులకు అటంకమగును

3 జాగ్రత్తలు ..., పిల్లలకు ... వ్యాధుల బాటంకపరమగు పాలు త్రాగినట్టి పిల్లలకు ఇన్ఫెన్టోన్ ఇవ్వవలెను

4 ... ఇన్ఫెన్టోన్ ... మిక్కిలి శ్రేష్ఠమైన రక్షణము

"INFANTONE"

ది ఎస్. షెరిఫ్ ఇస్లామియా ...,
9 వేపేరి హైరోడ్డు, మద్రాసు

దాదా అండు కో, మద్రాసు.

ఆఫ్రికన్ షాప్, బెజవాడ.

Printed and Published by K Nageswara Rao Editor Andhrapatrika Power Press 6 & 7 Thambu Chetty Street Madras

ముఖ్యముగా దేశభాషలలోనే అధారపడియున్నదనియు, ఈ తీర్మానమును వెంటనే అమలులోనికి తీసికొనివచ్చునట్లు చూడవలెనని పల్కిరి

టి. కె. వెంకట్రామయ్యరు గారు తీర్మానమును బలపరచుచు ఇట్టి పరిస్థితులయందు ధనము వెచ్చించుటకు ఎవరుగాని ఆక్షేపింపరాదని పల్కిరి

డి॥ బి॥ యస్. కుమారస్వామిరెడ్డిగారు తీర్మానమును బలపరచుటకు ముందుగా చల్లాజాగారు అధ్యక్ష స్థానము నాక్రమించి నందులకు వారిని ప్రశంసించి, వారు త్వరలో అస్వస్థులగుట తొలగి, పిఠాపురం మహారాజాగారు స్వయముగా తాము మహోదారులై యిటువంటి మార్గదర్శకులైనందున వారిచే ప్రతిపాదింపబడిన యిట్టి తీర్మాన మెల్లరకును అదరణీయమనియు, ఇందుకై ధన మెంతయైనను వెచ్చింపదగునని పల్కిరి

గౌ॥ ప్రధానమంత్రిగారు మాట్లాడుచు ఈవిషయము ధనముతో సంబంధించినదనియు, దరిద్రపీడితులకు నీడకేము నియు ప్రతివారికిని చాలినంత ధనమును వెచ్చించుటకు ప్రభుత్వమునకు శక్తి యుండవలెననియు, ఇప్పటి కొంతటి ఉత్తమమైనను ఆర్థికవిషయముల నుపేక్షింపకుండ గమనింపవలసియున్నదనియు, మరియు నీ తీర్మానమువలన సూచింపబడిన సంఘ మిప్పటి పరిస్థితుల నంతటిని విచారింపవలెనో మొదలగువిషయములన్నియు తెలిపినట్లు పూర్వము తీర్మానము నంగీకరించవలెనని పల్కిరి

కే. ఏ. నల్లాజాగారు ఉపపాదనము బలపరచిరి

శ్రీ రాబర్ట్సన్ గారు ఉపపాదనము బలపరచుచు ఈ దేశమునందు మరణించువారిలోని అనేక లక్షల ప్రజలు దరిద్రబాధయే కారణమని, ప్రభుత్వమువారు వీరి వల్ల కింతటి సహాయ మొనర్చినను యుక్తమే ననియు పల్కిరి

కె. కృష్ణన్ గారు ఉపపాదనము బలపరచుచు బ్రాహ్మణ సత్రములలో తిండికలవారికి అన్నమిడుట కంటె దిక్కులేని వారి కా ధనమును వినియోగించుట యుక్తమని పల్కిరి

శ్రీ పిఠాపురం మహారాజాగారు సమాధాన మొసంగుచు కమిటీ చిన్నదైనందున దుర్వినియోగ విచారణల గావింపవచ్చుననియు, ఇట్టి ధర్మసంస్థలు లేనిచో ఎన్ని సంస్కరణములు ప్రసాదింపబడినను ఉపయోగ ముండజాలదనియు, నాగరికత గల ప్రభుత్వ మెయ్యదిగాని పేదల యెడ తమధర్మమును గుర్తింపజాల కుండదనియు పల్కిరి

దివాలాదారుల అవస్థలు

దివాలాదారులుగ న్యాయస్థానములందు విడుదల చేయబడిన వారుగాని, అట్టివారి ఆస్తులవలన జీవనము చేయు యితరులుగాని స్థానిక సంఘముల యందైన ప్రజాసంఘములకు ఎన్నికొనబడుటకుగాని నియమింపబడుట కర్హతలేకుండ చేయవలెననియు, అట్లు కోర్టువారిచే విడుదలచేయబడిన యనంతరము వారు తమ యొక్క ఋణములన్నియు చెల్లించునంతవరకు వారట్టి యర్హత లుండరాదనియు, వారట్టి ఋణములను చెల్లింపగల స్థితియం దుండియు చెల్లింప నిష్టములేనిచో వారికి గల హక్కులను తొలగింపవలెననియు ఈసభవారు ప్రభుత్వమునకు శిఫార్సు గావించుచున్నారు అను తీర్మానమును మిస్టర్ బషీర్ గారు ఉపపాదించుచు ఈ తీర్మానము కొంతమంది చాలావరకు తగ్గింపబడుట కుద్దేశింపబడెనని పల్కిరి

గౌ॥ మంత్రిగారు మాట్లాడుచు దివాలాదారులు స్థానిక సంఘముల కెన్నుకొనబడకుండ చేయు శాసనము మ్యునిసిపాలిటీ స్థానికసంఘ చట్టములందు గలదనియు, ఈ తీర్మాన మనావశ్యకమనియు పల్కిరి

ఉపపాదన ఉపసంహరించుకొనబడెను

సేలమునకు నీటిసరఫరా

"సేలములో త్రాగు నీటికై మెట్టూరు డాముయందలి నీటిని తెప్పించుటకు వెంటనే ప్రయత్నములు జరుపబడవలెనని ఈసభవారు శిఫార్సు గావించుచున్నారు" అను తీర్మానమును రావు బహద్దూర్ ఎల్లప్పచెట్టిగారు ఉపపాదించిరి

అర్పుదసామి ఉడయారుగారు ఉపపాదనము బలపరచిరి

అంతట సభ ముగింపబడెను.

# వైస్రాయిగారి గంభీరోపన్యాసము

## ఏది యెట్లున్నను రౌండుటేబిలుసభ జరిగితీరును

## "మీ ఐకమత్యముచేతనే మీకు రాజకీయాభివృద్ధి లభించునుగాని విదేశీయులవలనగాదు"

"శాసనోల్లంఘనము న్యాయవిరుద్ధము [illegible] ... నా అధికారధర్మమును పూర్తిగ వినియోగించెదను"

ఢిల్లీ, జనవరి 25 — నేటి యుదయము అసెంబ్లీ సభలో వైస్రాయిగారు రౌండుటేబిలు సమావేశమునుగూర్చి గంభీరోపన్యాసము చేసిరి. [illegible] ... వైస్రాయిగారి [illegible] సభయందు వారి యుపన్యాసము శోభాయమానముగా నుండెను. వైస్రాయిగారు యిట్లుపన్యసించిరి:

### ఆఫ్గనురాజ్యము- నేపాలురాజ్యము

ఈ అసెంబ్లీ సభా సమావేశమునందు [illegible] ...

గత సంవత్సరమందు మన దేశమంతయు ప్రశాంతముగానే యుండెనుగాని, [illegible] ... ఇండియా ప్రభుత్వమువారుకూడ సంతసించుచున్నారు.

ఆఫ్గనిస్థానమునకు నాదర్‌షా గారు ప్రభువగుటవలన భారతదేశము సంతోషించుచున్నది. నాదర్‌షా గారి [illegible] ... ఇండియా ప్రభుత్వమువారికిని [illegible] ... అని నేను ఆశించుచున్నాను.

### తూర్పుఆఫ్రికా సమస్య

తూర్పు ఆఫ్రికా సమస్య విషయములో యీ అసెంబ్లీ సభవారు ఇండియా గవర్నమెంటువారి [illegible] ... భారతీయుల అభిప్రాయము [illegible] ...

### ప్రస్తుత రాజకీయరంగము

[illegible] ...

హిందూదేశమును బ్రిటిషువారు పరిపాలించుటవల్ల హిందూదేశమును [illegible] ... బ్రిటిషు పార్లమెంటువారు [illegible] ... చెప్పరాదు.

[illegible] ... బ్రిటిష్ పార్లమెంటు [illegible] ... చెప్పియుండిరి [illegible] ...

[illegible] ... బ్రిటిష్ ప్రభుత్వమువారు [illegible] ... రౌండుటేబిలు సభ [illegible] ... తెలియజేసితిని.

### రౌండుటేబిలు సభాప్రయోజనము

రౌండుటేబిలు సభాసంకల్పమును నేను ముందుగా నిర్ణయించి [illegible] ...

మన విషయమునిర్ణయించుటకు [illegible] ... కాబట్టి సభాప్రయోజనము [illegible] ... భారతీయులకు [illegible] ... బ్రిటిషు ప్రభుత్వమువారు [illegible] ... రాజకీయ [illegible] ...

### అధినివేశ స్వాతంత్ర్యము భారత దేశమునకిదవరకే కలదు

[illegible] ... భారతదేశము [illegible] ... బ్రిటిషు అధికార [illegible] ... భారతదేశము [illegible] ... రౌండుటేబిలు సభ [illegible] ...

### రౌండుటేబిలు సభ క్రొత్త విధానమును సిద్ధము చేయుటకేగాని, శాసించుటకుగాదు

ఇప్పుడు సమావేశపరచబడు రౌండుటేబిలు [illegible] ... భారతదేశ [illegible] ... పార్లమెంటు [illegible] ... బ్రిటిష్ ప్రభుత్వము [illegible] ... బ్రిటిషురాజ్యాంగవిధానము [illegible] ... రౌండుటేబిలు సభ [illegible] ... పార్లమెంటు [illegible] ...



[illegible] ... ఇది అసంగతమైన [illegible] ... బ్రిటిషు ప్రభుత్వమువారు [illegible] ... యీ రౌండుటేబిలుసభ యుద్దేశింపబడినది.

ఈసంకల్పము [illegible] ...

[illegible] ... రౌండుటేబిలు సభయందు [illegible] ...

### దేశక్షేమమును విశాల దృష్టితో చూడవలెను

ఈ రౌండుటేబిలు సభయందు [illegible] ... భారతదేశ [illegible] ... యీ సభకు [illegible] ...

### సభ ప్రతినిధులెవరు? ఎప్పుడు జరుగును?

ఈ రౌండుటేబిలు సభకు [illegible] ... బ్రిటిష్ ప్రభుత్వమువారికింకను [illegible] ...

[illegible] ... ఈ రౌండుటేబిలుసభ [illegible] ... 31 [illegible] ... అసెంబ్లీ సభ [illegible] ... రౌండుటేబిలు సభ [illegible] ...

### రౌండుటేబిలు సభకు బ్రిటిష్ ప్రధానమంత్రిగారు అధ్యక్షత వహింతురు

ఈ రౌండుటేబిలు సభయందు [illegible] ... బ్రిటిషు ప్రధానమంత్రిగారు స్వయముగా అధ్యక్షత వహించుటకు [illegible] ... బ్రిటిషువారు [illegible] ... రాజ్యాంగ విధానము [illegible] ...

కాబట్టి [illegible] ... భారతదేశమునకు [illegible] ... బ్రిటిష్ప్రభుత్వమువారు [illegible] ...

### శాసనోల్లంఘనము దేశవినాశమార్గము

ఈ సందర్భములో [illegible] ... బ్రిటిష్ [illegible] ... శాసనోల్లంఘన [illegible] ... భారతీయుల [illegible] ...

న సంకల్పములు నిరసించి భంగింప గలరని వారు నమ్మకము గల రు. వైశిష్ట్య గౌరవము సిద్ధించుటకు ప్రస్తుత ప్రభుత్వమును ధిక్కరించి తొలగించుటయే మార్గము. భారత దేశమునకు గల ఆర్థిక బాధ్యతలను నిరాకరించుటవల్ల భారతదేశముయొక్క ఆర్థిక సౌభాగ్యమునకు పెద్ద నష్టము వాటిల్లగలదు.

నా సంకల్పము

కామన్ససభ వారిటీవల తీర్మానించియుండిన ప్రకార ముగా బ్రిటిషు దేశముతో భారతదేశము సమాధాన బుద్ధికలిగి మెలంగుటకై మార్గమును రెండు దేశములవారును సమాలోచనచేసి ప్రస్తుత సమస్యాపరిష్కారము చేయుటకు మార్గముకల్పించుటకే నేను యత్నించెదను

నా అధికారము నేను పూర్తిగా చలాయించెదను

రాజ్యాంగ ప్రభుత్వాధికారమును యీ దేశములో సర్వ సమగ్రముగా నిర్వహించుటకు నేను చలాయించవలసిన అధికార మును నేను పూర్తిగా చలాయించవలసి యున్నాను

ఏది యెట్లున్నను రౌండుటేబిలుసభ జరిగితీరును

ఏది యెట్లున్నను రౌండుటేబిలుసభ నడుపవలెనని తీర్మా నము. ఈ సభను కొందరు బహిష్కరించుటవల్ల యీ సభకు హాజరయ్యెడివారి బాధ్యత మరింత ఎక్కువగుచున్నది. ఈ హాజరయ్యెడివారికి యీ రాజకీయ సమస్యా పరిష్కారమునకు మరింత విశాలావకాశము మిగులునట్లు లభింపకుండ నిరోధించుటలో మరింత విశాలావకాశము గలదు. కొందరు యీ రౌండుటేబిలు సభను బహిష్కరించి నంత మాత్రమున యీ రౌండుటేబిలు సభా సంకల్పమును బ్రిటిషువారు వదలుకొనవలసిన కారణము కన్పించుటలేదు.

రాజకీయ స్వాతంత్ర్యాభివృద్ధికి

బ్రిటిషు దేశము ప్రతిబంధకము కాదు

తమ యుక్తమైన సంపత్తికి బ్రిటిషుదేశమే గొప్ప ప్రతిబంధకమని భావించు వారు కొందరు కలరు. భారతదేశాభివృద్ధికి, అది సాధ్యమగునంత శీఘ్రముగా లభించుటకును, ముఖ్యముగా, బ్రిటిషు ప్రభుత్వము భారధురంధులగు వారు భారతీయులే గాని, బ్రిటిషు ప్రభుత్వము వారు గాని, యితర విదేశీయులు గాని ఎంతమాత్రమును కాజాలరు. భారతదేశమందలి వివిధపక్షములవారు ఏకీభవించి తమలో వైకమత్యము కలిగించుకొని, తమవాంఛితములను ఏకముఖముగా నిరూపించి ప్రపంచమునకు విశదము చేయుటవల్లనే యుక్తస్థితి సిద్ధించును.

మాతృదేశాభిమానము గలిగిన ప్రస్తుతము దేశమునందు దేశముక్తిను కలుగజేయుట కంటె మహత్తరమైన యుపాయము మరేదియునులేదని రౌండు టేబిలు సభకు ప్రతినిధులను పంపగోరెదను వివిధ పక్షముల వారందరును పూర్తిగా గ్రహించెదరనియును, ఇట్టి సదవకాశమును సద్వినియోగము చేసి యీ విషయమును ప్రజలకందరికిని యీ లోపుగా బాగుగా బోధింపగలరనియు నా విశ్వాసము (రా. ప్రె.)

---

# నవశక్తిప్రసాదము

---

ఇండియాలో మొదటి యీపరేషను బొంబాయిలో నడుపబడుట

---

యువకుడగు న్యాయవాది ధైర్యము

బొంబాయి, జన 25 — ఇండియాలో నిదానికన్నదు గావింపబడి యుండని నవశక్తి ప్రసాదకమగు శస్త్రచికిత్స బొంబాయిలో ముప్పదియారు సంవత్సరముల వయస్సుగల హిందువ న్యాయవాదికి డాక్టరు సెర్గు వోరొనాఫ్ గారిచే గావింపబడెను. జబ్బులవలన నీన్యాయవాది గ్రొత్త సంవత్సరము లంగా, మానసికముగను, శారీరకముగను కూడ బలహీనుడయి యుండెను. వైద్యశాలకు చెందిన రెండువందల మంది యీ చికిత్సావిధానమును తిలకించిరి.

రోగి సంతోషముగా నుండుట

శస్త్రచికిత్స జరుగునప్పుడు రోగి సంతోషముగానుండి, డాక్టరులతో సంభాషించుచుండెను కూడాను. మనిషి యొక్క యీపరేషను టేబిలును, కోతి కోత యీపరేషను టేబిలు పేయబడినవి. కోతికి మొదట మత్తుమందు (క్లోరఫారము) వాసన చూపబడెను ఇది చింపాంజీ జాతికి చెందిన మొగకోతి. డాక్టరుగారు దీని శరీరము నుండి గొనితెచ్చిన కోతియొక్క గోళ (గ్లాండు) యొక్క పైకి తీసికొనిరాబడి, దానినుండి సారము (గ్రాఫ్టు) గైకొనబడెను. ఈలాగా క్లోరఫారము మొసంగబడిన మనిషికి సారము ఎక్కించిరి.

ముసలితనపు చికిత్స

దక్కిగ పెరుగక, ముసలిగానున్న పశువులకు బాకి కూడా యీ శస్త్రచికిత్స గావించుటకు డాక్టరు వోరొనాఫ్ గారాలోచించుచున్నారు. (శ్రీ ప్రె.)

## మోటారు బండ్లపై టోలుగేటు పన్ను

### తీసివేయబడుటకు ప్రభుత్వమువారి బిల్లు

మోటారు బండ్లపై విధింపబడుచున్న టోలుగేటుపన్ను (వాహీలు) ను తీసివేయుటకును, దానికి బదులుగా నొక రాష్ట్రీయ పన్నును విధించుటకును మద్రాసు ప్రభుత్వమువారు శాసన సభలో నొకబిల్లును ప్రవేశపెట్టదలచి యున్నారు. ఈ బిల్లు యొక్క

### ఉద్దేశములు, కారణములు

యీ దిగువ వివరింపబడినవి. మోటారు బండ్లపై టోలు గేటుపన్నులు తీసివేయబడవలెనని చాలకాలమునుండియు పోవుచున్నారు. టోలుగేటు పన్నులు యీ రాష్ట్రమునందు మాత్రమే ప్రత్యేకముగా విధింపబడుచున్నవి. త్వరితగతితో పోవుచుండవలసిన మోటారుబండ్లు టోలుగేటులవద్ద దారిలో తరుచుగా అడ్డగింపబడుటవలన మోటారు ప్రయాణీకులకు యిబ్బంది కలుగుచుండుటను కారణముబట్టియే మోటారు బండ్ల యజమానులు తమపై టోలుగేటు పన్నులు తీసివేయబడవలెనని గోరుచున్నారు. కాబట్టి, ఇట్టి యిబ్బంది తొలగింపబడవలెనన్నచో, మోటారుబండ్లపై టోలుగేటు పన్నులు తీసివేయబడుట మాత్రమే గాక టోలుగేటుల ద్వార మార్గములో నుంచబడు అడ్డుకూడ తీసివేయబడుట యవసరము. మెల్లగా పోవు బండ్లకు మాత్రమే టోలుగేటు పన్ను విధింపబడునో, పై సదుపాయము సాధ్యపడగలదు మార్గములో నే విధమగు అడ్డుకూడ నుంచబడకున్నచో, మోటారు డ్రైవరు తప్పించుకొనుటకు టోలుగేటుకే పరుగిడ సాధ్యపడదుగాని, మెల్లగా పోవు బండ్ల నడ్డగింపగలుగు కాబట్టి మెల్లగా పోవు బండ్లపైని మాత్రమే టోలుగేటు పన్ను విధింపబడునో టోలుగేటు దగ్గర మార్గములో వేయినను అడ్డు తొలగించినను నిష్ఫలముగా వించుకట్టి ఆక్షేపణయు నుండజాలదు. మోటారుబండ్లపై టోలుగేటు పన్నులు తీసివేయబడునో అందువలన స్థానిక సంఘముల రాబడియందు గలుగు నష్టము యింకొక విధముగా భర్తీచేయబడవలెను. టోలుగేటు పన్నులు రోడ్లు నుపయోగించు బండ్లపై విధింపబడునవి గావున బండిపన్ను విధింపబడవలసినదే పై నష్టము భర్తీ చేయబడవలెను. ఇట్టిపన్ను రాష్ట్రమంతకు నొకే విధముగా నుండవలెను. ప్రస్తుత పద్ధతి క్రింద మోటారుబండ్లు టోలుగేటు పన్నులు మాత్రమే గాక మునిసిపలు పరిమితులలో బండిపన్నుకూడ చెల్లించుచున్నవి. ఈ పన్ను మొత్తము వేరువేరు ప్రాంతములకు వేరువేరు విధముగానున్నది. ఇట్టి వివిధ స్థానిక పన్నులనుండియు రాష్ట్రమునంతకు నొక రాష్ట్రీయపన్ను కూడ నిర్ణయించుట సంతృప్తికరముగానుండజాలదు. కాబట్టి మోటారుబండ్లపై విధింపబడు పన్నులన్నిటిని కలిపి యొక రాష్ట్రీయ పన్నుగా నిర్ణయించుటకు సూచన గావింపబడినది. ఇట్టి రాష్ట్రీయపన్ను నొకసారి చెల్లించుటవలన మోటారుబండ్లు యీ రాజధానిలోనున్న రోడ్ల నన్నిటిని కూడ స్వేచ్ఛగా నుపయోగించవచ్చును. కాబట్టి యీ బిల్లు మూడు విధములగు ముఖ్యసూచనలను గావించుచున్నది 1 మోటారుబండ్లపై టోలుగేటుపన్నులను తీసివేయుట 2 టోలుగేటుల దగ్గర మార్గములో నుంచబడు అడ్డులన్నియును తీసివేయబడుట 3 మోటారుబండ్లపై విధింపబడు స్థానికపన్నులన్నియును తీసివేయబడి వాటికి బదులుగా నొక రాష్ట్రీయ పన్ను మాత్రమే మోటారుబండ్లపై విధించుట

మోటారుబండ్లపై స్థానికపన్నులను తీసివేయుటవలన రాబడియందు గలుగు నష్టము భర్తీచేయునట్లుగా, యీ క్రొత్త పన్ను యొక్క రేట్లు నిర్ణయింపబడినవి. ఈ పన్ను మూలమున వచ్చురాబడి, యీ రాజధానిలోనున్న రోడ్ల మరామత్తులకు మాత్రమే భర్తీగ వినియోగింపబడును. ఈ పన్ను మూలమున వచ్చు నికరపు రాబడి మొత్తము యీ రాజధానియందలి మునిసిపలు సంఘములకును, జిల్లాబోర్డులకును, పంచిపెట్టబడుటకు కూడ యేర్పాటు చేయబడినది

## మెక్సికో ప్రభుత్వ రాయబారులను మాస్కోనుండి లేచిరమ్మనుట

(రూటరు)

మెక్సికోసిటీ, జనవరి 24 — వాషింగ్టనులో మెక్సికో రాయబారి ఆవరణముల బైట మెక్సికోకు ప్రతికూలముగ సోవియటు కమ్యూనిస్టు ప్రచారము జర్పినని మెక్సికో ప్రభుత్వమువారు మాస్కోలోనున్న తమ రాయబారులను లేచిరమ్మనిరి. బ్యూనస్ ఐరిస్ రయోడిజనీరోలలో గూడ ఇటులే ప్రచారము జరిగెనట.

## నోటీసు
## చోళంగిపురం డి॥ ము॥ కోర్టులో

O P 42/1929

మనుప్రదారి — ...పట్టు తాలూకా పల్లిపట్టు గ్రామములో నుండు చెల్లాటూరు వరసారెడ్డి భార్య మునియమ్మ

చెల్లాటూరు వరసారెడ్డి అనువారు పల్లిపట్టులో నుండు ఉద్దరి పచ్చాపాగురుకు కుమారుడు గోవిందసామి నాయుడుపై యీకోర్టులో ఓ.ఎస్. నెం 982/1924 నెంబరులో డిక్రీ పొందియున్నారు. స॥ వరసారెడ్డి చనిపోయినందువల్ల అతని భార్య అయిన మునియమ్మ ఆ డిక్రీలో వారసుగా చేరి వసూలు చేసుకొనుటకు హక్కుదారి అని వారసు సర్టిఫికేటు పొందుటకుగాను మనువు యిచ్చియుండుటవల్ల సదరిహ మనువు 6-2-30 తేదికి వాయిదా వేయబడియున్నది. స॥ వాయిదాదినం స॥ మనువుదారి వారసుసర్టిఫికేటు పొందుటకు హక్కు లేదని ఆక్షేపణ చేయువారు స॥ వాయిదాదినం స॥ కోర్టులో హాజరు అయి ఆక్షేపణ చేయనియెడల స॥ మనువుదారికి వారసు సర్టిఫికేటు యియ్యబడును.

బి. కె. పార్థసారథి నాయుడు, బి. ఏ., బి. ఎల్.
చోళంగిపురం — వకీలు.

## ప్రయాగలో కుంభమేళం

### అఖిలభారత సమావేశములు పెక్కులు జరుగును
### అమావాస్య ముఖ్యదినము

అలహాబాదు, జనవరి 23 — అలహాబాదులో జరుగుచున్న కుంభమేళం సందర్భమున మతవిషయక కార్యములు విశేషించి జరుగుచున్నవి. ఈ నెల 29 వ తేదీ (యమావాస్య) ముఖ్యమైనరోజు. ఆనాటికి పలయు యేర్పాట్లను చురుకుగా జరుగుచున్నవి.

### అనేక సమావేశములు

జరుగును. శనివారమురోజున శ్రీపండిత మదనమోహన మాలవ్యాగారు అఖిలభారత సనాతనధర్మ సభయొక్క ప్రారంభోత్సవమును జరిపెదరు. మాండా పురవాసులగు శ్రీ రాజా రఘునందన ప్రసాద్ సింగ్ గారి యధ్యక్షతను అఖిలభారత గోశాల సమావేశము 27 వ తారీఖున జరుగును. అఖిలభారత గీతాసమ్మేళనము 28 తారీఖున జరుగును. విద్యావిషయక మహిళాసమావేశమొకటియు శ్రీమతి సరోజినీ దేవిగారి యధ్యక్షతను వచ్చేనెల మొదటివారములో జరుగును.

(అ ప్రె)

## 'కకోరిసారజంత్ర' సంపాదకునకు కఠినశిక్ష

### రాజద్రోహ నేరమునకు

కలకత్తా, జనవరి 25 — 'కకోరిసారజంత్ర' అను బెంగాలీ గ్రంథమును రచించిన నరేంద్రనారాయణరాయ్ గారికిని, ముద్రణాధికారియు ప్రచురణకర్తయు నగు నిర్మలచంద్ర గుహ గారికిని రాజద్రోహ నేరముక్రింద రెండేండ్లు కఠినశిక్ష విధింపబడెను. రాయ్ గారు పాట్నాలో నింకొక కేసులో రాజద్రోహ నేరమునకు శిక్ష ననుభవించుచున్నారు. ఈ రెండు శిక్షలను వారు ఒక్కసారే యనుభవింపవలెనని కోర్టువారు నిర్ధారణ చేసిరి.

(అ ప్రెస్)

## మధ్యపరగణా శాసనసభ

### ప్రజాప్రతినిధులు మూడుసార్లు ఓడింపబడిరి

నాగపురం, జన 24 — మధ్యపరగణాల శాసనసభ నేడు సమావేశమైనప్పుడు, ప్రజాప్రతినిధులు మూడు తీర్మానముల విషయములో నోటమిని గాంచిరి. సాగర్ జిల్లాలోని కల్లుదుకాణముల మూసివేయింపవలయునని దీనిలో యొక తీర్మానము. రెండవ తీర్మానము, ప్రస్తుతము మెక్సికో (ద. అమెరికా)లో ప్రవాసమనుభవించుచున్న ఆచార్య ఖంకోజే గారిని ఇండియాకు రానివ్వవలెనని కోరుచున్నది. మూడవది ప్రాథమిక విద్యకు సంబంధించినది

### కారణము

జాతీయ, ప్రజాస్వామ్య పక్షముల సభ్య శేర్పడిన ఐక్య ప్రాతిపదికము లే యీ యోటమికి కారణము. శాసనసభా సమావేశము తాత్కాలికముగా ముగిసెను

(ఫ్రీ ప్రె)